నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నవంబర్ 16: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో వాటర్‌రైడింగ్, వేవ్ పూల్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తెలిపారు. మహబూబ్‌నగర్‌ను క్రీడాహబ్‌గా మారుస్తామన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో గురువారం వాకర్స్‌తో ముచ్చటించారు. అనంతరం హన్వాడ మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫుట్‌బాల్ గ్రౌండ్, షటిల్ బ్యాడ్మింటన్, బాక్సింగ్ కోసం క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ఎకో పార్కులో యోగా షెడ్డు, అతిపెద్ద అర్బన్ జంగల్ సఫారీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. నెక్లెస్‌రోడ్డుపై 3.5 కిలోమీటర్ల మేర నిర్మించిన వాకింగ్ ట్రాక్ వద్దకు, స్టేడియానికి చేరుకునేందుకు ర్యాంప్ ఏర్పాటు చేసి వాకింగ్ చేసే వారికి అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

ఉందడాపూర్ నుంచి కృష్ణాజలాలను తీసుకొచ్చి ట్యాంక్‌బండ్‌ను నింపుతామన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజివెంకన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ శుక్రవారం 17-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:84 పేజీలు:6 వెల: రూ.1/-

ఢిల్లీలో విపరీతంగా పెరుగుతున్న వాయుకాలుష్యం

న్యూ డిల్లీ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం విపరీతంగా పెరుగుతున్నది. దీపావళి తర్వాత జాతీయ రాజధాని కాలుష్యం తారాస్థాయికి చేరింది. నగరంలో ఎక్కడ చూసినా దట్టంగా పొగమంచు పేరుకుపోతున్నది. దీంతో ప్రజలు శ్వాస తీసుకొనేందుకు ఇబ్బందులుపడుతున్నారు. చలికాలంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వంతో పాటు వివిధ ఏజెన్సీలు విఫలమవుతున్నాయి. ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ గురువారం ఉదయం తీవ్రమైన కేటగిరిలోనే నమోదైంది.జహంగీర్‌పురాలో ఉదయం 8 గంటల ప్రాంతంలో ఏక్యూఐ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. అలాగే ఆనంద్ విహార్‌లో 453, నరేలాలో 482, పంజాబీ బాగ్‌లో 481, ఆర్‌కేపురంలో 430 నమోదైనట్లు తెలిపింది. రోజురోజుకు గాలి నాణ్యత క్షీణిస్తుండడంతో ప్రజలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. అయితే, శనివారం వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఎఐఓ) ప్రకారం.. బుధవారం ఉత్తర దిశ నుంచి గంటకు నాలుగు కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. గాలి వేగం తగ్గడంతో కాలుష్యం పెరిగింది. గురువారం తూర్పు దిశ నుంచి గాలులు వచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఉదయం సమయంలో భారీగా పొగమంచు పేరుకుపోతుందని అంచనా వేసింది. శుక్రవారం ఉత్తర, వాయువ్య దిశల నుంచి గాలులు వీస్తాయని, గంటకు 4 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది.

పోలీసుల తనిఖీలలో బయటపడ్డ రూ.50 లక్షలు

-నగదుతోపాటు రెండు మొబైల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం

హైదరాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పోలింగ్ తేదీ సమీపిస్తుండంతో పార్టీలు ప్రచారాన్ని ముమ్మరంచేశాయి. దీనికితోడు ప్రలోభాలకు కూడా తెరలేపాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ బాబు ఫొటోతో ఉన్న గోడగడియారాలు మంథనిలో పట్టుబడగా, హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో అదే పార్టీకి చెందిన చెన్నూరు అభ్యర్థి గడ్డం వివేక్‌కు చెందిన నగదును పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం రామంతాపూర్‌లో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని ఆపారు. వారివద్ద బ్యాగ్‌లో చూడగా రూ. 50 లక్షలు బయటపడ్డాయి. వారిని ముదిగంటి ప్రేమ్ కుమార్, కంజుల రవి కిషోర్‌గా గుర్తించారు.ప్రేమ్ కుమార్ చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ చెందిన దిన పత్రికలో మార్కెటింగ్ విభాగంలో పనిచేస్తుండగా, రవి కిషోర్ విశాఖ ఇండస్ట్రీస్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ అని తేలింది. తమ ఓనర్ వివేక్ ఆదేశాల మేరకు చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నికల ఖర్చుల నిమిత్తం డబ్బును తరలిస్తున్నామని నిందితులు ఒప్పుకున్నారు. ఈ మేరకు వారిపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదుచేశారు. వారి నుంచి నగదుతోపాటు రెండు మొబైల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

మాజీ ఎంపీపీని పరామర్శించిన చల్మెడ

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కోనరావుపేట మండల మాజీ ఎంపీపీ మ్యాకల రజనీని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పరామర్శించారు. గురువారం కరీంనగర్ లోని రజనీ నివాసానికి వెళ్లిన చల్మెడ, రజినితో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచనల మేరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

బొమ్మకల్ గ్రామంలో గడపగడపకు 6గ్యారంటీలు

మహబూబాబాద్, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలంలోని బొమ్మకల్ గ్రామంలో 6 గ్యారంటీ పథకాల గూర్చి రైతులకు రైతు బరోసా, కౌలు రైతులకు 12,000, వరికి బోనస్ 500, మహిళలకు మహాలక్ష్మి బరోసా,మహిళలకు బస్సు సౌకర్యం ఫ్రీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని గడపగడప ప్రచారంలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా రైతు సమన్వయ కమిటీ మెంబర్ జాటోత్ నెహ్రూ నాయక్, పెద్ద వంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి పొడి శెట్టి సైదులు, బొమ్మ కళ్ళు గ్రామ అధ్యక్షులు కొడకంటి యాకయ్య గౌడ్, మోతి రామ్ నాయక్ , బిసు నాగరాజు,సీనియర్ నాయకులు ధారావత్ శంకర్, పొడిశెట్టి మల్లయ్య, రామ్మూర్తి, ఎరసాని శ్రీను ,వెంకటమల్లు ,బి సారయ్య ,కాలేరు స్వామి, బి సోమయ్య ,వీరయ్య, యాదగిరి, మల్లయ్య, ఎస్కే అన్వర్, బానోత్ శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

సం॥ ఆగమ ఉత్సవమును జదివి -
సాగుల నవజల ప్రార్థన పెట్టిన రంపన
సాగుల చవిత్రాసి- మనుజులు -
బూగులు పెంపొంద జనుప వలయును భక్తిన్!

-రాధశ్రీ

(నవంబర్ 17: నాగుల చవితి...)

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

మీ భూముల హక్కులను మీరే కాపాడుకుంటారా..?

-కాంగ్రెస్‌కు అధికారం అప్పజెప్పి పోగొట్టుకుంటారా..? : సీఎం కేసీఆర్

నిజామాబాద్, నవంబర్ 16:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతుల భూములు సేఫ్‌గా ఉన్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మీ భూములను కాపాడుకునేందుకు మీ బొటనవేలికే ప్రభుత్వం అధికారం ఇచ్చింది. మరి ఈ అధికారాన్ని మీరు కాపాడుకుంటారా..? కాంగ్రెస్‌కు అప్పజెప్పి పొడగొట్టుకుంటారా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ధరణి పోర్టల్ వల్ల రైతుల భూములు సేఫ్‌గా ఉన్నాయి. మీ భూములను కాపాడుకునేందుకు మీ బొటనవేలికి అధికారం ఇచ్చింది ప్రభుత్వం. మీ భూమి హక్కు మార్చే అధికారం ముఖ్యమంత్రికి కూడా లేదు. ఈ అధికారం ప్రభుత్వం మీకు ఇచ్చింది. ఈ అధికారాన్ని మీరు కాపాడుకుంటారా..? కాంగ్రెస్‌కు అప్పజెప్పి పొడగొట్టుకుంటారా..? మీరు నిర్ణయం చేయాలి. రైతుబంధు డబ్బులు ఎలా వస్తున్నాయి.. మేం హైదరాబాద్‌లో విడుదల చేస్తే సెల్‌ఫోన్లు టింగ్ టింగ్‌మని మోగుతున్నాయి. బ్యాంక్‌కు వెళ్లి చూస్తే డబ్బులు మీ ఖాతాలో ఉంటున్నాయి. ఆ డబ్బులతో ఎరువులు, విత్తనాలు కొంటున్నారు. మరి ఇవాళ ధరణి ఎత్తేస్తే రైతుబంధు డబ్బులు ఎలా

వస్తాయి. ఇవన్నీ పోతే వైకుంఠం ఆటలో పెద్ద పాము మింగినట్టు అవుతది అని కేసీఆర్ అన్నారు.

కాంగ్రెస్ రాజ్యం వస్తే మళ్లీ దళారులదే పెత్తనం..

కాంగ్రెస్ రాజ్యం వస్తే మళ్లీ పైరవీకారులు, దళారులు వస్తరు. ఇప్పుడు ఎవరికి లంచం ఇవ్వకుండానే మీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయి. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చుడంటే మళ్లా భూ కబ్జాలు, పైరవీకారులు, పాత రిజిస్ట్రేషన్ పద్ధతి, పడిగాపులు పడి ఉండాలి, పట్టా కోసం ఏడాది తిరగాలి, దానికి ముట్టజెప్పేది ముట్టజెప్పాలి. ఇవన్నీ చూశాం. భూమి అమ్మితే, కొంటే ఆర్డీవో ఆఫీసుకు పోవాలి.. ఇచ్చేటోనికి ఇవ్వాలి. ఇవాళ ఆ బాధ లేదు.. ఇవాళ నిమిషాల్లో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ అయిపోతుంది. భాజప్త వెబ్‌సైట్‌లో వచ్చేస్తుంది. దాన్ని ఎవరూ కూడా కదిరలించలేరు. ఇలాంటి ధరణిని తీసేస్తరట. ఇంత క్లీన్‌గా ఉన్న వ్యవహారం మళ్లీ మురికి కుంటగా కావాల్నా..? ఇది పెద్ద ప్రమాదం. కాంగ్రెస్ పార్టీ వస్తే ఇవన్నీ ఎత్తేస్తామని వాళ్లు కుల్లా చెప్తున్నారు.. నిర్ణయం తీసుకోవాల్సింది ప్రజలు. కాబట్టి చర్చ పెట్టి ఏ పార్టీకి అధికారం ఇస్తే బాగుం టదని ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు.

మళ్లీ పాత కథనే రావాల్నా..? ఆలోచించండి..

మనం కృష్ణా, గోదావరి నదుల మధ్య ఉన్నాం. కేసీఆర్ కంటే ఎత్తు, దొడ్డుగా ఉన్నోళ్లు సీఎంలు అయ్యారు. కానీ మంచినీళ్ల గురించి ఆలోచించలేదు.. తీసుకురాలేదు. ఎన్ని బాధలు పడ్డాం మంచినీళ్లకు. ఇప్పుడు ఆ బాధ లేదు. ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తున్నాం. ఈ మాత్రం పని వారు ఎందుకు చేయలేదు. కేసీఆర్ కిట్ గురించి ఎవరూ ఆలోచించలేదు. గర్భిణులను అమ్మ ఒడి వాహనం ద్వారా ఆస్పత్రికి తీసుకెళ్లి, కాన్పు అయ్యాక మళ్లా ఇంటి దగ్గర వదిలిపెడుతున్నాం. హాస్పిటల్‌కు డబ్బులు కట్టేది పోయి ఉల్లా గవర్నమెంట్ పైసలు ఇస్తుంది. దీంతో పేదలకు బాధ తప్పింది. కంటి వెలుగు ప్రోగ్రాం ద్వారా 3 కోట్ల మందికి పరీక్షలు చేసి 80 లక్షల మందికి కండ్లద్దాలు ఇచ్చాం. ఇవన్నీ మానవీయ కోణంలో చూశాం. సంపద పెరిగిన కొద్ది పంచుకుంటూ పోతున్నాం. ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలని చెప్పి ఇన్ని కార్యక్రమాలతో ప్రజల ముందుకు వస్తున్నాం. దయచేసి ఇవన్నీ ఉండాల్నా.. పదేండ్లు పడ్డ శ్రమ వృథా కావాల్నా.. అద్భుతంగా అభివృద్ధి చెందిన ఈ రాష్ట్రంలో మళ్లీ పాత కథనే రావాల్నా..? ఇవన్నీ ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు.

ఐటీ రంగంలో దూసుకుపోతున్నాం.. త్వరలోనే బెంగళూరును దాటనున్నాం : సీఎం కేసీఆర్

రాష్ట్రంలో ఇండస్ట్రీల కోసం బ్రహ్మాండమైన పాలసీ తీసుకొచ్చి పెట్టుబడులు సమకూర్చుతున్నాం అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ఐటీ రంగంలో దూసుకుపోతున్నాం. త్వరలోనే బెంగళూరును దాటే పరిస్థితికి పోతున్నాం. పెట్టుబడులు పెరిగాయి, రాష్ట్ర ఆదాయం పెరిగింది. తెలంగాణ వచ్చిన నాడు మన ర్యాంకు ఇండియాలో 19 ఉండే. ఇవాళ 3 లక్షల 18 వేలతో తసలరి ఆదాయంలో ఇండియాలో నంబర్ వన్‌గా ఉన్నాం. ఈ పదేండ్ల కష్టంతో అక్కడి దాకా వచ్చాం అని కేసీఆర్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.మన వద్ద నీటి తిరువా రద్దు చేశాం. ఏడాదిన్నర లోపే కరెంట్ సమస్యను పరిష్కరి ంచుకున్నాం. 24 గంటల కరెంట్ రైతాంగానికి ఫ్రీగా ఇస్తున్నాం. రైతుబంధు అనే పథకం గురించి జమానాలో వినలేదు. గత గవర్నమెంట్ రూపాయి ఇవ్వలేదు.. ఆలోచించలేదు. మొట్టమొదటిసారి రైతుబంధును పుట్టించిందే కేసీఆర్. ఈ పథకం కింద పెట్టుబడి సాయం అందుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని కొంటున్నాం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే వారంలోపే 5 లక్షల బీమా ఇస్తున్నాం. వీటితో రైతుల ముఖాలు తెల్లవడుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు.రైతుబంధు దుబారానో లాభమో రైతులు తేల్చాలి. మూడు గంటల కరెంట్ సరిపోతదని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. 24 గంటల కరెంట్ ఉండాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. రైతులందరూ 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకోవాలని రేవంత్ అంటున్నారు. 3, 5 హెచ్‌పీ మోటారు ఉంటది రైతుల వద్ద. ఇప్పుడు 10 హెచ్‌పీ మోటార్ ఎవడు కొనియ్యాలా..? వాడి అయ్యా కొనియ్యాల్నా.. యాడికెళ్లి రావాలి. మన వద్ద 30 లక్షల మోటార్లు ఉన్నాయి. ఆలోచించాలి. కరెంట్ బిల్లు ఏంది.. ఎన్ని అవస్థలు.. ఎన్ని లంచాలు గతంలో. ఇవాళ ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలడం లేదు. ఏ బాధ లేదు. మంచిగా రైతు పండించుకున్నంత చేతికి డబ్బులు వస్తున్నాయి. ఈ పద్ధతి పోవాలని అంటున్నారు కాంగ్రెసోళ్లు. వారు చాటుకు చెప్తలేరు.. టీవీ ఇంటర్వ్యూల్లో భాజప్తా చెబుతున్నారు. వీటి గురించి ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు.

కాంగ్రెస్‌ను చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడతది : కల్వకుంట్ల కవిత



కోరుట్ల, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీని చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని, ఆ పార్టీ నాయకులు అన్ని రంగులు మార్చుతారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తో కలిసి ఆమె వెల్లుల్ల గ్రామం, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 'ప్రభుత్వాలు వస్తుంటాయి. పోతుంటాయి. కానీ తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్ పార్టీది పేగు బంధం. తెలంగాణను పుట్టించింది, రైతు బంధు, బీడీ కార్మికులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మిని ప్రారంభించింది సీఎం కేసీఆర్' అని పేర్కొన్నారు. 'ఎన్నికలప్పుడే రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి వస్తారు. అందుకే ఆయనకు నేను 'ఎలక్షన్ గాంధీ 'అని పేరు పెట్టాను. ఆయన మొహబ్బత్ కా దుకాణ్ (ప్రేమను పంచుతాం) అని హిందీలో అంటే హిందీ రాని రేటెంత రేవంత్ రెడ్డి రాహుల్ దుకాణ్ అంటున్నారని దుకాణం తెరిచి సీట్లన్ని అమ్ముకున్నారని' వ్యాఖ్యానించారు.

వచ్చేది సీఎం కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీతో ఒక్క అణాపైసా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. తెలంగాణను ఆంధ్రలో కలిపిన పాపం కాంగ్రెస్ పార్టీదేనని ఆరోపించారు. 1969లో తెలంగాణ కావాలని అడిగితే 369 మందిని కాంగ్రెస్ కాల్చిచంపిందని, మనల్ని కష్టపెట్టిన వారికి ఓటేస్తే మోసపోతామని అన్నారు.

కేసీఆర్ బీమా పథకాన్ని బీజేపీ నాయకులు అవహేళన చేస్తున్నారని, అటువంటి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. మంచి చేస్తున్నవాళ్లను కాదని ఇతరుల వైపు చూడవద్దని కోరారు. సీఎం కేసీఆర్ కంటే గొప్పగా ఆలోచన చేసేవారు, పనిచేసేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు.

రైతులను అవమానించే రేవంత్ రైతుల మేలు గురించి ఆలోచిస్తారా?

రైతులను అవమానించే రేవంత్ రెడ్డి రైతుల గురించి ఏం ఆలోచన చేస్తారని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని, రైతు బంధు రాదని, ధాన్యం కొనుగోలు డబ్బులూ రావని స్పష్టం చేశారు. తెలంగాణ వస్తే కరెంట్ రాదని ఉమ్మడి రాష్ట్రం చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని, అలాంటి అపోహలను పటాపంచలు చేసి దేశంలోనే తెలంగాణను కేసీఆర్ అగ్రగామిగా నిలిపారన్నారు. తప్పుడు పార్టీకి ఓటేస్తే కరెంటు రాదని, కాంగ్రెస్ పాలిస్తున్న కర్నాటకలో అదే పరిస్థితి నెలకుందని గుర్తు చేశారు.

పేద ప్రజల పట్ల ఆలోచన, రైతన్నల బాగు కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్(ఙఖీూ) పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదాన్ని సీఎం కేసీఆర్ పూర్తిగా సాకారం చూస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 73 లక్షల ఎకరాలకు నేరుగా సాగునీరు అందిస్తున్నామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పూర్తయితే మరో 50 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని వివరించారు.

నోముల దయానంద్ గౌడ్‌ని గెలిపించుకుందాం

- ఇబ్రహీంపట్నంలో బిజెపి జెండా ఎగురవేద్దాం
-ఇబ్రహీంపట్నంలో బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పిలుపు



రంగారెడ్డి: నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ); నోముల దయానంద్ గౌడ్ ని గెలిపించుకుందాం.. ఇబ్రహీంపట్నంలో బిజెపి జెండా ఎగురవేద్దాం అని ఇబ్రహీంపట్నంలో బిజెపి ఎంఎల్ఏ అబ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పిలుపు నిచారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థిని స్థానిక గ్రామాల ప్రజలే తిరగబడి తరిమికొడుతున్నారని, కాంగ్రెస్ పాలన కర్ఫ్యూల రాజ్యమని, కాంగ్రెస్ కి ఓటువేస్తే భయాందోళనలతో బ్రతకాల్సి వస్తుందని అన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చిందని బిఆర్ఎస్ అక్రమాలను అర్థం చేసుకున్నారని, ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి చరమ గీతం పాడుతారని అన్నారు. అనంతరం బిజెపి మంచాల మండలాధ్యక్షులు గోవర్ధన చారి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నోముల దయానంద్ గౌడ్, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత 10 సంవత్సరాలుగా భారాస ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజలకు ఒక తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కనీసం అర్హులైన వారికి పెన్షన్లు కూడా ఇవ్వడం లేదని అన్నారు. అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపికి అవకాశం ఇద్దామని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా మాజీ అధ్యక్షులు పోరెడ్డి నర్సింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు వింజమూరి వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దన్నె బాషయ్య, అసెంబ్లీ కన్వీనర్ యాదగిరి రెడ్డి, భువనగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ నారాయణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, తిప్పాయిగూడెం సర్పంచ్ శివరాల పాండు, నారెడ్డి నర్సింహా రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు జయశ్రీ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రమేష్, ఎస్సి మోర్చా అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు బండి రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, శ్రీశైలం, భిక్షపతి, సొసైటీ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం ఆపాలని యూఎన్ తీర్మానం..

-అమెరికా, రష్యా ఓటింగ్‌కు దూరం

ఐక్య రాజ్యసమితి నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఇజ్రాయెల్ ? హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజాలో మానవతా సహాయం కోసం యుద్ధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాన్ని ఆమోదించింది. ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి 12 దేశాలు మద్దతు తెలిపారు. అమెరికా, రష్యా, బ్రిటన్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. గాజా స్ట్రిప్‌లో మానవతా సహాయం కోసం అంతర్జాతీయ మానవతా చట్టానికి చట్టబడి ఉండాలని తీర్మానం డిమాండ్ చేసింది. పిల్లలకు రక్షణ కల్పించాలని స్పష్టం చేసింది. చైనా, రష్యాలు తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని కోరుతుండగా.. అయితే, ఆగ్నేయాసియా దేశాల కూటమి యుద్ధాన్ని ఆపాలని విజ్ఞప్తి చేసింది.గాజాపై దాడులను వెంటనే ఆపాలని ఆగ్నేయాసియా దేశాల రక్షణ మంత్రుల సమావేశం బుధవారం ఇజ్రాయెల్‌కు సూచించింది. మానవతా సహాయం కోసం సురక్షితమైన కారిడార్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చింది. ఇదిలా ఉండగా.. గాజాలో ప్రధాన ఆసుపత్రి అల్ షిపా ఆసుపత్రిని ఇజ్రాయెల్ సైన్యం తన నియంత్రణలోకి తీసుకున్నది. ఆసుపత్రిలో దాచిన పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. అంతకు ముందు ఆసుపత్రి వద్ద హమాస్‌కు, ఇజ్రాయెల్ సైన్యానికి మధ్య కాల్పులు జరిగాయి. ఇంకా ఆసుప్రతి లో ఉగ్రవాదులు ఉండవచ్చని ఐడీఎఫ్ భావిస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రతి మూలలోనూ గాలిస్తున్నది.లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి హమాస్ ఉగ్రవాదులు లొంగిపోవాలని కోరుతున్నది. అయితే, ఇజ్రాయెల్ సైన్యం అల్ షిఫా ఆసుపత్రిపై నియంత్రణ సాధించడంతో అక్కడి వైద్యులను సంప్రదించడం సాధ్యంకాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. రోగులు, సిబ్బంది సహా దాదాపు 2300 మంది ఆసుపత్రిలో ఉన్నారని ఐరాస పేర్కొంది. గాజాలో యూఎన్ రిలీఫ్ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ మాట్లాడుతూ ఆసుపత్రులు యుద్ధ భూమికాదన్నారు. నవజాత శిశువులు, రోగులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రిలోని పౌరుల భద్రతపై ఇతరవాటి కంటే ఎక్కువ ఆందోళన ఉండాలన్నారు. దీనిపై ఐడీఎఫ్ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ పీటర్ లెర్నర్ మాట్లాడుతూ హాస్పిటల్ కాంపౌండ్స్‌ను హమాస్ ప్రధాన కార్యాల యంగా ఉపయోగిస్తుందనడానికి బలమైన ఆధారాలు లభించాయని చెప్పారు.

అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్ తెలంగాణ

-మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 16: అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్ తెలంగాణ అని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మోండా మార్కెట్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాల్లో జరిగిందన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఉచితంగా పంపిణీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని పేర్కొన

ఉజ్వల భవిష్యత్తు ప్రయాణానికి పాస్‌పోర్ట్ ఉన్నత విద్య మాత్రమే..!

(17 నవంబర్ "అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం" సందర్భంగా)

(17 నవంబర్ "అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం" సందర్భంగా)7 నవంబర్ 1939న చెక్ రిపబ్లిక్ దేశ రాజధాని అయిన ప్రేగ్ నగరంలోని 'యూనివర్సిటీ ఆఫ్ ప్రేగ్' ప్రాంగణంలో హరిస్తున్న ఉన్నత విద్యా హక్కులను కోరుతూ నాజీలకు వ్యతిరేకంగా యువశక్తి ఉవ్వెత్తున ఎగిసిపడింది. అహంకార నాజీ బలగాలు విద్యార్థుల హాస్టల్స్, ప్రాంగణాల్లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరపడం, క్యాంపస్‌లను మూసి వేయడంతో యువత తమ విద్యా హక్కుల పరిరక్షణకు ఉద్యమించారు. రాక్షస నాజీలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధైర్యంతో చేసిన ఈ విద్యార్థి పోరులో వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. నాజీ బలగాలు 9 మంది విద్యార్థులను అకారణంగా అరెస్టు చేసి ఉరితీయడంతో 1200లకు పైగా విద్యార్థులు ఉద్యమించగా వారిని నిర్బంధించడంతో విద్యార్థి శక్తి ఉవ్వెత్తున ఎగిసి నాజీలకు వ్యతిరేకంగా భీకర పోరాటం ప్రారంభించారు. ఈ పోరులో అమరత్వం పొందిన విద్యార్థుల త్యాగాలకు గుర్తుగా 'ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కౌన్సిల్' చొరవతో 1941 నుంచి ప్రతి ఏట 17 నవంబర్‌న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం (ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ విద్యార్థుల దినం - 2023 నినాదంగా 'ఫెయిల్ - ఫస్ట్ అటెమ్ట్ ఇన్ లెర్నింగ్" అను అంశాన్ని తీసుకున్నారు. ఈ రోజున విద్యా హక్కు, అకడనిక్ స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలను కోరుతూ శాంతియుత నిరసనలు తెలిపే హక్కుగా కూడా కోరుతూ ప్రచారం చేస్తున్నారు. ఏ పి జె అబ్దుల్ కలాం జన్మదినం వేదికగా 15 అక్టోబర్‌న ప్రపంచ దేశాలు 'ప్రపంచ విద్యార్థుల దినోత్సవం(వరల్డ్ స్టూడెంట్స్ డే)'ను కూడా నిర్వహిస్తున్నారని మనకు తెలుసు.

అంతర్జాతీయ విద్యార్థుల దినం-2023 వేదిక కార్యక్రమాలు:

ప్రాంగణాల్లో బహుళ సాంస్కృతికి సమ్మతితో పాటు విద్యా హక్కును కోరుతూ ఉన్నత విద్యా సంస్థలు, యూనివర్సిటీలు కార్యక్రమాలను నిర్వహిస్తాయి. మానవ హక్కుల అవగాహనకు సంబంధించిన చర్చలు, ఫిలిమ్స్, సంగీతం, వివిధ కళలు, పోటీలు, సామాజిక మాధ్యమ అవగాహనలు, నూతన విద్యార్థులతో కలిసి వినోద కార్యక్రమాలు లాంటి అంశాల సహాయంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. విద్యార్థి లోకానికి సమాజ రీతులు, రాజకీయ, సామాజిక అవలక్షణాల పట్ల స్పందన తెలిపే హక్కు ఉందని ఈ వేదిక స్పష్టం చేస్తున్నది. నేటి విశ్వవిద్యాలయాల్లో ఎదురవుతున్న నాణ్యమైన విద్య, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, అకడమిక్ ఫ్రీడమ్, అంతర్జాతీయ అవగాహన - సహకారం లాంటి సమస్యల సాధనకు ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి.

నేటి తరగతి గది విద్య పునాదుల మీదనే రేపటి ఉజ్వల భవిత:

భవిష్యత్తు ప్రయాణానికి పాస్‌పోర్ట్‌గా విద్య ఉపయోగపడుతుందని, నేటి చదువులే రేపటి భవితకు పునాదులని తెలుసుకోవాలి. విద్యార్జన మాత్రమే మన దశ దిశలను నిర్ణయిస్తుందని తెలుసుకుంటూ ప్రపంచాన్ని మార్చగలిగే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అని నమ్మాలి. మరోకరు దొంగిలించలేని జ్ఞాన సంపద పంచిన కొద్దీ పెరుగుతుందని గమనించాలి. విద్య సమపార్జనలో చేసిన పెట్టుబడులకు వేల రెట్ల వడ్డీ వస్తుందని మరువరాదు. విద్య ద్వారా ప్రపంచ జ్ఞాన ద్వారాలు తెరుచుకుంటాయి. అసలైన విద్య ద్వారా వివేకం, విజ్ఞత, సంక్లిష్ట ఆలోచనాశక్తి, మేధో వికాసం, వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతాయి. జీవితం కోసం తయారవడం విద్య కాదు, జీవితమే ఓ విద్య అని నమ్మాలి. విద్య పునాదుల మీదనే అందమైన భవిష్యత్ భవనం నిర్మితం అవుతుంది.

అజ్ఞాన చీకట్లను చిదిమేస్తూ జ్ఞాన వెలుతురు వైపు సురక్షిత పయనమే విద్య అని తెలుసుకోవాలి. విద్య వేర్లు చేదైనా ఆ వృక్షం ఇచ్చే ఫలాలు మాత్రం అమృతం అని మరువరాదు. నేటి డిజిటల్ కాలంలో భూమి కుగ్రామం కావడం, దేశాల సరిహద్దులు రేఖలుగా మాత్రమే మిగలడం జరుగుతున్నది. ఈ సందర్భంగా విద్యార్థులు అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యాలయాల్లో చదవడం, సాంకేతిక నైపుణ్యాలను కూడబెట్టకపోవడం, వ్యక్తిగత వికాసాన్ని పెంచుకోవడం ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్యార్హతలు పొందారని, తద్వారా మాత్రమే ఆకర్షణీయ ఉద్యోగాలు పొందడం లేదా ఔత్సాహిక వ్యాపారాలు ప్రారంభించడం కొనసాగించాడని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

బలమైన మహిళా ఉద్యమాలే.. స్త్రీల హింసకు పరిష్కారం..

-ఉత్తరాంధ్ర మహిళా సంఘం పిలుపు

అమరావతి, నవంబర్ 16:దేశంలో కీలకంగా ప్రతి ఒక

గంటకు 50 మంది హత్యలు, అత్యాచారాలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయని మహిళా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం కాశీబుగ్గలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఉత్తరాంధ్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలపై పెరుగుతున్న హింసాత్మక సంఘటనలపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు సంఘాల మహిళా సంఘాల నాయకురాళ్లు మాట్లాడారు.

మహిళలపై హింస పెరగడానికి కారణం మద్యం, మత్తు పదార్థాలు, అశ్లీల సాహిత్యం, వెబ్సైట్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమన్నారు. స్త్రీలు ఇంట, బయట తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొం టున్నారని విచారం వ్యక్తంచేశారు. అనేకమంది అన్యాయానికి గురౌతున్న సంఘటనలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయని పలు సంఘటనలను వివరించారు. నేరస్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తే తప్ప ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక నేరస్తులు చట్టాలని, న్యాయవ్యవస్థని, డబ్బుతో, అధికారంతో ప్రభావితం చేసి, హీరోయిజంగా తిరుగుతూ కవింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇట్లాంటి అనివార్య పరిస్థితులలో స్త్రీలు సమస్యలు పరిష్కరించుకోవాలంటే బలమైన మహిళా ఉద్యమాలను నిర్మించుకోవడమే మన ముందున్న పరిష్కారం అంటూ ఉత్తరాంధ్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పి.నాగమణి మహిళా లోకానికి పిలుపునిచ్చారు. మహిళలను చైతన్యవంతుల్ని చేసి, సంఘటిత మహిళా ఉద్యమాలు నిర్మాణం కోసం కరపత్రం రూపంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రచారం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పి.కుసుమ, జిల్లా కమిటీ సభ్యులు కె.హేమమ్మ, బి.జానకి, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకురాలు యు.జ్యోతి, ఎన్.సీతమ్మ తదితరులు పాల్గొని కరపత్రాలు ఆవిష్కరణ చేసి మహిళలను ఉద్దేశించి మాట్లాడిన వారిలో ఉన్నారు.

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్

-ఒక సెకనులో 150 సినిమాలను డౌన్‌లోడ్

బీజింగ్, నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అద్భుత టెక్నాలజీల ఆవిష్కరణలో శరవేగంగా దూసుకు పోతున్న చైనా, మరో మహాద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చింది. ఇది ఎంత వేగవంతమైందంటే.. ఒక సెకనులో 150 సినిమాలను డౌన్‌లోడ్ చేయవచ్చు. సెకనులో 1.2 టెరాబైట్ (టీబీ) డాటాను ఈ నెట్‌వర్క్ ద్వారా విజయవంతంగా సరఫరా చేశారు. అంటే సెకనులో 1200 గిగాబైట్ (జీబీ) డాటా అన్నమాట.ప్రపంచంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇంటర్నెట్ టెక్నాలజీ అత్యధికంగా సెకనుకు 100 జీబీ డాటాను మాత్రమే మార్చిడి చేయగలదు. ఇటీవల అమెరికా సెకనుకు 400 జీబీ డాటాను మార్చిడి చేయగల నెట్‌వర్క్‌ను నిర్మించింది. దీంతో పోల్చితే చైనా నెట్‌వర్క్ నాలుగింతలు. ఈ నెట్‌వర్క్ నిర్మాణం కోసం చైనా పదేండ్లుగా పరిశోధన చేస్తున్నది. ఈ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నెట్‌వర్క్‌ను బీజింగ్, వుహాన్, గాంగ్‌ఝౌ మధ్య 3000 కిలోమీటర్ల పొడవున ఏర్పాటుచేశారు. సింఝువా యూనివర్సిటీ, హువావే టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ కలిసి ఈ అద్భుతాన్ని ఆవిష్కరించినట్టు సౌత్‌చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది.

బోడుప్పల్ మునిసిపల్‌లో మంత్రి మల్లారెడ్డికి భారీ షాక్

-హస్తం గూటికి బీఆర్ఎస్ బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేటర్లు

-రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

హైదరాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ఎన్నికల వెళ కారు పార్టీకి షాక్ తగిలింది బీఆర్ఎస్ పార్టీకి చెందిన బోడుప్పల్ కార్పోరేషన్ ఐదుగురు కార్పొరేటర్లు కారు హస్తం అందుకున్నారు.

గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డిల అధ్వర్యంలో బీఆర్ఎస్ కు రాజీనామా చేసి టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ లో చేరిన వారిలో 23 డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, ఒకటవ డివిజన్ కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,13 వ డివిజన్ కార్పోరేటర్ దానగళ్ల అనితా యాదగిరి,20 వ డివిజన్ కార్పోరేటర్ జడిగే మహేందర్ యాదవ్,24 వ డివిజన్ కార్పోరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరతం లోకేష్ లు ఉన్నారు. బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మంత్రి మల్ల రెడ్డి ఒంటెద్దు పోకడలు, ఏకపక్షన నిర్ణయాలకు విసిగి వేసారి వారు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ బి.బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,రచ్చ శ్రీనివాస్,రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

రూ. 3.36 కోట్లతో నిర్మించిన తారు రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

అమరావతి, నవంబర్ 15:కదిరి నియోజకవర్గం నంబులపూలకుంట మండలం, ఆర్కే రోడ్డు దనియానిచెరువు నుండి కోటిరెడ్డిపల్లి మీదుగా గోకనపల్లి రోడ్డు వరకు రూ. 3.36 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్లను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నేడు రూ. 3.36 కోట్ల రూపాయలతో అధునాతనమైన మన్నిక కలిగిన తారు రోడ్లను నిర్మించామన్నారు.

దశాబ్దాల కాలం నుండి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోనటువంటి కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నాలుగు సంవత్సరాల కాలంలో వేసామన్నారు. ప్రజలకు అత్యవసరమైన సేవలను (108 ఉ 104 వాహనాలను) అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో ఏ విధంగానైతే స్థానం సంపాదించుకున్నారో అదేవిధంగా వారి తనయుడిగా జగన్మోహన్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేని కొందరు దుష్టులు జగనన్న పై బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, వాటిని పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారం అడ్డం పెట్టుకొని ప్రజల సొమ్మును దోచుకున్నారని, ప్రజల నుండి దోచుకున్న ప్రతి రూపాయి కక్కిస్తామన్నారు. జగనన్న చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి 2024లో ప్రజలే పట్టం కడతారన్నారు.

కేసీఆర్, మల్లారెడ్డి ఇద్దరు తోడుదొంగలే -రేవంత్ రెడ్డి

మేడ్చల, నవంబర్ 16: తెలంగాణ ఆగం ఆగం కావటానికి కేసీఆర్ పాలనే కారణమని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రత్యారోపణ చేశారు. మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్లో కాంగ్రెస్ విజయభేరీ సభలో ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్రైనా, అక్కడ పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిపైన ఆరోపణలతో దుమ్మెత్తి పోశారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లా డుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆగం ఆగం అవుతుందని చెబుతున్నారని, కానీ నిజానికి కేసీఆర్ పదేళ్ల కాలంలోనే తెలంగాణ ఆగం ఆగం అయిందన్నారు.

పదేళ్లల్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయలేదని, దీంతో ధాన్యం కుప్పలపైనే రైతులు బండలా పడుకున్నారని, తెలంగాణలో రైతుల మరణాలు, ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పదేళ్లల్లో 83 వేల మంది రైతులు మరణించారని, వీరి కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున బీమా పరిహారం చెల్లించినట్టు కేసీఆర్ చెప్పారని, 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరి రైతులు ఆగం కాలేదా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 2 లక్షలకు పైగా ప్రభుత్వం ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, పదేళ్లుగా సర్కారు ఉద్యోగాలను భర్తీ చేయకపోవటంతో.. 30 లక్షల మంది నిరుద్యోగులు అల్లాడిపోతున్నారని, ఇది తెలంగాణ ఆగం ఆగం కాదా? లక్షన్నర కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును కడితే మూడేళ్లకే మేడిగడ్డ కుంగిపోయింది, అన్నారం పగిలిపోవటం తెలంగాణ ఆగం ఆగం కాదా? తెలంగాణను కేసీఆరే ఆగం ఆగం చేశారని రేవంత్ రెడ్డి విమర్శలతో ప్రతిదాడి చేశారు.

ఇక మేడ్చల్ నియోజకవర్గంలో కేసీఆర్, మల్లారెడ్డి తోడు దొంగలుగా మారారని, ఈ ఎన్నికల్లో పార్టీ టిక్కట్లను మల్లారెడ్డి అమ్మేశారని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచులు, కార్పరేటర్లకు ఈయనే పార్టీ టిక్కెట్లను అమ్మితే? మరీ కేసీఆర్ ఎన్ని వందల కోట్లకు టిక్కెట్లు అమ్ముకున్నారో? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డితో కేసీఆర్ కలసి భూములను కొల్లగొడుతున్నారని , జవహర్ నగర్ పేదలు గుడిసెలు వేసుకుంటే అధికారులు కూల్చివేస్తున్నారని, మరి మల్లారెడ్డి భూ కబ్జాలు వీరికి కనిపించటం లేదా? మల్లారెడ్డి గతి లేనోడా? రోడ్డు మీద పండుతున్నాడా? కీసర గుడిలో మెట్ల మీద అడుక్కుతింటున్నాడా? చెరువుల దగ్గర సికం భూముల్లో నాలుగు ఎకరాల భూమిని కొని 20 ఎకరాల చెరువును తవ్వేస్తున్నారని రేవంత్ రెడ్డి మండి పడ్డారు.

కేసీఆర్ మాత్రం వందల ఎకరాల్లో భూములు కొని ఐదు ఐటీ కంపెనీలకు ఇచ్చారని, మేడ్చల్లో ఒక్క ఐటీ కంపెనీకి భూమి ఇవ్వలేదని, దీంతో ఇక్కడ భూముల ధరలు పడిపోయాయని, ఇక జవహర్నగర్ను ఓ డంపింగ్ కేంద్రంగా మార్చేశారని, పేదోళ్లు నివసించే ప్రాంతాన్ని మురికి కూపంగా మార్చారని కేసీఆర్పై రేవంత్ రెడ్డి దండెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జవహర్ నగర్ పేదలకు 250 గజాల ఇళ్లస్థలం ఇస్తామని, రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ అధికారం లోకి రాగానే మహిళల ఖాతాలో రూ.2500లు జమ చేస్తామని, కళ్యాణ లక్ష్మి పథకంలో లగ్గం కుదరగానే వదువు ఖాతాలో లక్ష రూపాయలు జమ చేయటమే కాదు తులం బంగారం ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు మంచి జరుగుతుందన్నారు.

నల్లగొండ జిల్లాలో ఐటీ దాడులు కలకలం

నల్లగొండ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : నల్లగొండ జిల్లాలో ఐటీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. నల్లగొండ, మిర్యాలగూడ, హైదరాబాద్‌లో 40 చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. మిర్యాలగూడలోని వైదేహీ వెంచర్స్‌తోపాటు రైస్‌మిల్ యజమానులు రంగా శ్రీధర్, రంగా రంజిత్, బండారు కుశలయ్య ఇండ్లలో సోదాలు చేస్తున్నారు. గురువారం ఉదయం 4 గంటల నుంచి ఈ దాడులు కొనసాగుతున్నాయి. ఒక్క నల్లగొండలోనే 30 బృందాలు తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ నెల 17న తెరుచుకోనున్న అయ్యప్ప స్వామి ఆలయం

తిరువనంతపురం నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం ఈ నెల 17న తెరుచుకోనుంది. ఈ ఏడాది మండల- మకరవిళక్కు వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి.

అయ్యప్ప స్వామి భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేరళ మంత్రి కే రాధాకృష్ణన్ మంగళవారం చెప్పారు.భక్తుల సౌకర్యం కోసం అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నట్టు తెలిపారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు డైనమిక్ క్యూ కంట్రోల్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నామన్నారు.

ఓడిపోతామనే ఫ్రస్ట్రేషన్‌లో ఉండి మాట్లాడుతున్నా బీఆర్ఎస్ నేతలు

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ నేతలకు తెలుసు...అందుకే ఆ పార్టీ నేతలు ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ..''ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉంది. డబ్బును నమ్ముకొని రాజకీయం చేస్తుంది మీము కాదు.. బీఆర్ఎస్ పార్టీనే. ఎవరు డబ్బును నమ్ముకొని రాజకీయం చేస్తున్నారో తెలంగాణ ప్రజలకు తెలుసు. 72 నుంచి 78 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది" అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

నారాయణమ్మ మృతిపట్ల ఎంపి రవిచంద్ర తీవ్ర సంతాపం

భద్రాద్రి కొత్తగూడెం, నవంబరు 16 (నేటి నిజం ప్రతినిధి): జూలూరు పాడుకు చెందిన ఏవీఆర్ ఫంక్షన్ హాల్ యజమాని అరిగెల రామారావు మాతృమూర్తి నారాయణమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె గుండెపోటుకు గురై బుధవారం సాయంత్రం అకాల మృత్యువుకు లోనయ్యారు. విషయం తెలియగానే ఎంపీ రవిచంద్ర గురువారం ఉదయం జూలూరుపాడులోని వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. నారాయణమ్మ కుమారులు వెంకటేశ్వర్లు, రామారావు, నర్సింహారావు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీ వద్దిరాజు పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు సంఘం ప్రముఖులు ఆకుతోట ఆదినారాయణ, బాపట్ల మురళి, చిన్నంశెట్టి రంగారావు, నారా వెంకట్, పరికూటి రామారావు తదితరులున్నారు.

జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం.. 30 మంది మృతి

జమ్మూ కశ్మీర్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. దోడా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడిపోయింది.

ఈ ఘటనలో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. బటోట్-కిష్వార్ జాతీయ రహదారిపై ట్రుంగల్-అస్సార్ సమీపంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు జమ్మూ డివిజన్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. బస్సు రోడ్డుపై నుంచి 300 అడుగుల లోతులో పడిపోయినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 55 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటి వరకూ 25 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

ఘటనలో తీవ్రంగా గాయపడినవారిని దోడా, కిష్వార్ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు గాయపడిన వారిని తరలించేందుకు హెలికాప్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు.

అక్రమ గంజాయి సాగుపై ఉక్కు పాదం - స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్స్ దాడులు

-హద్నూర పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి12 కిలోల గంజాయి మొక్కలు స్వాధీనం - జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్

నంగారెడ్డి, నవంబర్ 16 (నేటినిజం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు గాను, జిల్లా ఎస్పీ స్పెషల్ టాస్క్ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసి, విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఈ దాడులలో భాగంగా, హద్నూర పోలీసు స్టేషన్ పరిధిలో గల దప్పూరు గ్రామంలో ఫక్రుద్దీన్ అనే వ్యక్తి తన వ్యవసాయ పొలంలోని చెరుకు తోట మధ్యలో మిశ్రమ పంట వేస్తూ అక్రమ గంజాయిని సాగు చేస్తున్నాడని సమాచారం మేరకు అతని వ్యవసాయ పొలంపై దాడి నిర్వహించి 12 కిలోల బరువు గల 3-గంజాయి మొక్కలను స్వాధీనపరుచుకొని, యాజమానితో సహ 3-గంజాయి మొక్కలను తదుపరి విచారణ నిమిత్తం హద్నూర పోలీసు స్టేషన్ కు తరలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రభుత్వంచే నిషేదించ బడిన గంజాయిని రైతులు ఎవరైనా అక్రమ సాగు, నిలువ, రవాణా చేసిన చట్టరిత్య కఠిన చర్యలుంటాయని, అట్టి వ్యవసాయ భూమిని సీజ్ చేసి తహశీల్దార్ గారికి అప్పగించడం జరుగుతుందన్నారు. రిపీటెడ్ గా పై చర్యలకు పాల్పడితే సంభందిత వ్యక్తులపై పి.డి. అక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

పేదల జీవితంలో వెలుగు నింపేది కాంగ్రెస్

-ఓపెన్ కాస్ట్ 5 గనిపై ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్

గోదావరిఖని నవంబర్ 16, (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాష్ట్రంలోని పేద బడుగు బలహీన కార్మిక కర్షక కూలీల జీవితాల్లో వెలుగులు నింపేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎం. ఎన్. రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు- 5 పై బుధవారం సంఘటిత అసంఘటిత జిల్లా కన్వీనర్ పెంచాల తిరుపతి ఆధ్వర్యం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రాజెక్టు ఆవరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం ప్రాజెక్టులో ఉన్న కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకుని ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో భాగం గా ఇన్కమ్ టాక్స్ ను రద్దు చేస్తామని పేర్కొన్నారు. అలాగే సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ వేతనాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా సురక్షిత పరిపాలన చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. సింగరేణిలో అనేక ప్రమాదాలు జరుగుతున్నయన్నారు. కార్మికులను కలిసే స్వచ్ఛ కూడా యాజమన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు.. ఎన్నికల కమిషన్ ఆలోచించి కార్మికుల కలిసి ఓటు అడిగే హక్కు కల్పించాలని కోరారు. సింగరేణి నిధులను దుర్వినియోగం పరిచిన కెసిఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పాలని అన్నారు.. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి కార్మికుల కష్టాలు తీరుస్తామని అండగా ఉంటామని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అంతకు ముందు ఫైవింక్లైన్ ఏరియా చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. ఒగ్గు డోలు కళాకారుల ఆట పాటలతో... టపాసులు మోతలతో ప్రాజెక్టు వరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, ఐ.ఎన్.టి.యు.సి నా యకులు, కార్పోరేటర్లు, వివిధ విభా గాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

బాలుడిపై కోతుల గుంపు దాడి.. కడుపు చీల్చి, పేగులు బయటకు లాగి...

అహ్మదాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కోతుల గుంపు ఒక బాలుడిపై దాడి చేశాయి. అతడి కడుపు చీల్చి, పేగులు బయటకు లాగి దారుణంగా చంపాయి. ఆ బాలుడ్ని రక్షించేందుకు స్థానికులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గుజరాత్‌లోని గాంధీనగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం సాల్కి గ్రామంలోని గుడి సమీపంలో పదేళ్ల దీపక్ ఠాకూర్ తన స్నేహితులతో కలిసి ఆడుతున్నాడు. ఇంతలో ఒక కోతుల గుంపు అతడిపై దాడి చేసింది. ఆ బాలుడి మీదకు దూకిన కోతులు గోళ్లతో ఆ చిన్నారి కడుపు చీల్చి పేగులను బయటకు తీశాయి. కాగా, స్పందించిన స్థానికులు కోతుల దాడి నుంచి ఆ బాలుడ్ని రక్షించేందుకు ప్రయత్నించారు. అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ బాలుడు అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. మరోవైపు ఆ గ్రామంలో జనంపై కోతులు దాడి చేయడం ఇది మూడో సంఘటన. ఈ నేపథ్యంలో గ్రామస్తుల ఆగ్రహంతో అటవీ శాఖ అధికారులు స్పందించారు. కోతులను పట్టుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ నెల 27 నుంచి కులగణన- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం, నవంబరు 16:వివిధ సామాజిక వర్గాల జనాభాను తెలుసుకొనే లక్ష్యంతో ఈనెల 27 నుంచి జిల్లాలో వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కులగణన సర్వే జరుగుతుందని, దీనికి యంత్రాంగం సిద్ధం కావాలని ఆదేశించారు. కుల గణన-2023పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజల సామాజిక స్థితిగతులను తెలుసుకోవడం కోసం కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను రూపొందించడానికి, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఈ సర్వే వివరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. బలహీన, వెనుకబడిన వర్గాల వారికి మరింత మేలు జరుగుతుందని చెప్పారు. కులగణన గురించి ముందుగానే వలంటీర్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి, అపోహలను తొలగించాలని సూచించారు. సర్వేలో కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలనే నమోదు చేయాలని, వాటికి సంబంధించిన ధృవప్రతాలను అడగనవసరం లేదని స్పష్టం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్నవారికి, ఎవరి కులం వారికే నమోదు చేయాలన్నారు. ఎవరైనా కులం పేరు చెప్పడానికి ఇష్టపడకపోతే, వారిని బలవంతం చేయవద్దని, ఇది స్వచ్ఛందమేనని స్పష్టం చేశారు. సేకరించిన సమాచారం ప్రభుత్వం వద్ద భద్రంగా ఉంటుందని, దీనిని ఏ ప్రయివేటు సంస్థకు, వ్యక్తులకు వెల్లడించడం జరగదని చెప్పారు. కుల గణనలో భాగంగా నవంబర్ 27 నుండి వారం రోజుల పాటు మొబైల్ యాప్ ద్వారా డోర్ టూ డోర్ సర్వే నిర్వహిస్తారని కలెక్టర్ చెప్పారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ, ప్లానింగ్, సంక్షేమ శాఖల నుండి ఎంపిక చేసిన సూపర్‌వైజర్ లు ఈ సర్వేను పర్యవేక్షిస్తారన్నారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి కులగణన చేస్తారని తెలిపారు. ముందుగానే వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కులగణన గురించి వివరించాలని సూచించారు. మండల స్థాయిలో తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఇఓపిఆర్‌డిలు, మండల ప్రత్యేకాధికారులు ఈ సర్వేని పర్యవేక్షిస్తారని తెలిపారు. వివరాలను నమోదు చేయడం కోసం ప్రత్యేక యాప్ త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. కులగణన కోసం గ్రామ, మండల స్థాయి తోపాటు, జిల్లా స్థాయి లోకూడా ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ కుల సంఘాలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంఘాలను పిలిచి కులగణన గురించి వివరించాలని సూచించారు. ప్రతీ వ్యక్తి వివరాలు నమోదు చేసినప్పుడు వారి ఇకైవైసి తప్పనిసరిగా చేస్తారని. వయసు 8 సంవత్సరాల లోపు ఉన్న వారికి ఇకైవైసి తప్పనిసరి కాదని తెలిపారు. ప్రతీ కుటుంబానికి సర్వే పూర్తి చేసిన తర్వాత సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్ బయోమెట్రిక్ వేసి వివరాలను సబ్‌మిట్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, సిపిఓ పి.బాలాజీ, డిపిఓ నిర్మలాదేవి, ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తాశిల్దార్లు పాల్గొన్నారు.

తమిళనాడులో భారీ వర్షాలు

-నదులను తలపిస్తున్న రహదారులు

చెన్నయ్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తమిళనాడు రాష్ట్రాన్ని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని వానలు పడుతున్నాయి. కుంభవృష్టిగా కురుస్తున్న వర్షానికి ప్రధాన రహదారులు నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల చెట్లు విరిగిపడుతున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మరోవైపు ఈశాన్య రుతుపవనాలు తీవ్రరూపం దాల్చడంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తమిళనాడులోని కడలూరు, మైలదుతురై, నాగపట్నం, తిరువారూర్, పుదుచ్చేరి లోని కారైకల్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా చెన్నై, కాంచీపురం, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, తంజావూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ ఐదు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు ఎడతెరిపి లేని భారీ వర్షాలతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు అధికారులు ఇప్పటికే సెలవు ప్రకటించారు. చెన్నైలోని పాఠశాలలు, తిరువళ్లూరు జిల్లాలోని విద్యాసంస్థలు మూతపడ్డాయి. పుదుచ్చేరి, కారైకల్‌లలో పాఠశాలలు, కళాశాలలకు కూడా అధికారులు సెలవు ప్రకటించారు. అదేవిధంగా పుదుచ్చేరిలో కూడా స్కూళ్లు, కాలేజీలకు హాలీడే ఇచ్చారు

అభివృద్ధి సంక్షేమ పథకాలే మరోసారి గెలిపిస్తాయి

-కాచిగూడ ఎన్నికల ప్రచారం కాలేరు వెంకటేష్

హైదరాబాద్ నవంబర్ 16(ఎక్స్ ప్రెస్ న్యూస్);అన్ని రంగాల అభివృద్ధికి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన కెసిఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అంబర్పేట టిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కాచిగూడా జైన మందిరంలో పూజలు నిర్వహించి, అక్కడ నుండి వెంకట రమణ థియేటర్, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతాల్లో, ప్రజల మధ్య ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిస్తూ, స్థానిక అపార్టుమెంట్ల వారిని కుడా కలిసారు. ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి కృషి చేస్తూ అనేక రకాలుగా మంచి చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ను బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాచిగుడా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు భీష్మ దేవ్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

21వ ఇ-వేలంలో 2334 మంది బిడ్డర్లు 2.84 ఎల్ఓంటి గోధుమలు మరియు 5830ఎంటి బియ్యాన్ని ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్

న్యూఢిల్లీ, నవంబర్ 16:బియ్యం, గోధుమలు మరియు ఆటా యొక్క రిటైల్ ధరలను నియంత్రించడానికి మార్కెట్ జోక్యం కోసం భారత ప్రభుత్వం చొరవలో భాగంగా, గోధుమ మరియు బియ్యం రెండింటికీ ప్రతి వారం ఇ వేలం నిర్వహించబడుతుంది. 21వ ఈ-వేలం 15.11.2023న నిర్వహించబడింది, ఇందులో 3LMT గోధుమలు మరియు 1.79 LMT బియ్యాన్ని ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (డొమెస్టిక్) కింద అందించారు మరియు 2.84 రామీగోధుమలతో పాటు 5830 ఎంటి బియ్యాన్ని 2334 మంది బిడ్డర్లకు విక్రయించారు.

వెయిటెడ్ సగటు అమ్మకపు ధర రూ. 2246.86/qtl FAQ గోధుమల కు రిజర్వ్ ధర రూ. 2150/qtl పాన్ ఇండియా అయితే యుఆర్ఎస్‌గోధుమ నగటు అమ్మకపు ధర రూ. 2232.35/ qtl రిజర్వ్ ధర రూ. 2125/qtlపైన పేర్కొన్న వాటికి అదనంగా, 2.5 ఓఓ గోధుమలను సెమీ-గవర్నమెంట్ మరియు కేంద్రీయ భండార్ / ఔఅఅఈ / ఔంఈఇఇ వంటి సహకార సంస్థలకు ఆటూూ (ఆ) కింద కేటాయించిన గోధుమలను అట్టాగా మార్చడానికి మరియు 'భారత్ అట్టా' కింద ప్రజలకు విక్రయించడానికి కేటాయించబడింది. వద్ద 27.50/కిజికి మించని బ్రాండ్. 14.11.23 వరకు, 15337 ఎంటి గోధుమలను ఈ 3 సహకార సంఘాలు అట్టాగా మార్చడానికి ఎత్తివేయబడ్డాయి. వర్తకులు OMSS (D) కింద గోధుమ విక్రయాల పరిధి నుండి దూరంగా ఉంచబడ్డారు మరియు 14.11.23, 1917 వరకు స్టాక్‌ల నిల్వలను నివారించడానికి దేశవ్యాప్తంగా యాదృచ్ఛిక తనిఖీలు చేయబడ్డాయి.

బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం

- అందుకే కెసిఆర్ నోట హాంగ్ మాట
-కాంగ్రెస్ పార్టీని వీడే నేతలంతా ఓడిపోయే పార్టీలోకి వెళ్తున్నారు
-తనకు టికెట్ రాకున్నా, పార్టీ గెలుపు కోసం పనిచేస్తా
- టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

హైదరాబాద్, నవంబర్ 16:కాంగ్రెస్ పార్టీని వీడే నేతలంతా ఓడిపోయే పార్టీలోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయి కారి ఒప్పందం ఉంది. బీఆర్ఎస్ మీటింగ్‌లకు లేని నిబంధనలు కాంగ్రెస్‌కే ఎందుకు?. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం చచ్చిపోతుంది. హాంగ్ కోసం బీజేపీ ప్రయత్నిస్తుంది" అంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. అందుకే కెసిఆర్ నోట హాంగ్ మాట వెలువడిందని, కాంగ్రెస్ పార్టీ కోసం రెబల్స్‌గా నామినేషన్ చేసిన అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడం చాలా సంతోషమని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తనకు టికెట్ రాలేదని చాలా మంది ఫోన్ చేశారని... తనకు టికెట్ రాకున్నా, పార్టీ గెలుపు కోసం పనిచేస్తానన్నారు. కాంగ్రెస్‌లో మాల మాదిగలు అన్నదమ్ములలా ఉంటామని తెలిపారు. "2014లో నేను కాంగ్రెస్‌లో చేరిన నెల రోజులకే నాకు టిక్కెట్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో నేను ప్రచారం చేస్తా. టికెట్ రాని నేతలంతా కలిసి 12 నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తాం.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి

ఖమ్మం, నవంబర్ 16 (నేటినిజం ప్రతినిధి) :తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో వైరా నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాస్తాల గ్రామ సర్పంచ్ మంచాల జయరావు, మద్దెల బాబురావు, వేముల బాలరాజు, జవ్వాజి వెంకటేశ్వరరావుతో పాటు మరికొందరికి తన క్యాంపు కార్యాలయంలో పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

రెడ్ క్రాస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పిల్లలకు స్పోర్ట్స్ సామాగ్రి పంపిణీ

హైదరాబాద్ నవంబర్ 16(ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ వైస్ చైర్మన్ కే విజయ్ కుమారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ మాసబ్ ట్యాంక్ లోని బాల్ బడి పిల్లలకు మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన పిల్లల దినోత్సవం సందర్భంగా బాల బడి పిల్లలకు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ సీనియర్ అడ్వైజరీ కమిటీ సభ్యులు బెజవాడ సుబ్బ లక్ష్మమ్మ, కృష్ణారెడ్డి దంపతుల చేతులు మీదుగా స్పోర్ట్స్ సామాగ్రిని మరియు బిస్కెట్ ప్యాకెట్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమిరెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటుగా శారీరకంగా దృఢంగా ఉండాలని వ్యాయామాన్ని కూడా పిల్లలు చిన్నతనం నుంచి అలవాటు చేసుకోవాలని తెలిపారు. సినిమా హీరో శ్రీ తేజ, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏ.వి రావు గారు, రెడ్ క్రాస్ సికింద్రాబాద్ కన్వీనర్ ఆయూబ్ ఖాన్, మాజీ ఎం.సీ మెంబర్ మహమ్మద్ రియాజుద్దీన్, రెడ్ క్రాస్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, హైదరాబాద్ జిల్లా శాఖ రెడ్ క్రాస్ సిబ్బంది వెంకట్ ,ఏపీ లక్ష్మి, సత్యలక్ష్మి ,సందీప్ ,గోపాల్ మరియు బాల్ బడి టీచర్లు పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

అన్నవరం ఈవో చంద్రశేఖర్ అజాద్ బదిలీ..

అమరావతి, నవంబర్ 16:అన్నవరం దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్ బదిలీ అయ్యారు. చంద్రశేఖర్ ఆజాద్‌ను ప్రభుత్వం శ్రీకాళహస్తికి బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నవరం ఆలయ ఈవోగా దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కే రామచంద్ర మోహన్‌ను డిప్యుటేష న్‌పై ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు శ్రీకాళహస్తి ఆలయ ఈవోగా ఇన్‌చార్జి బాధ్యతలను చూస్తున్న కేవీ సాగర్ బాబును ఆ బాధ్యతల నుంచి తప్పించింది. అనంతపురం జిల్లా కసాపురం ఆంజనేయ స్వామి ఆలయ ఈవోగా కొనసాగాలని ఆదేశించింది.

ఇది ఇలా ఉంటే దేవాదాయ కమిషనరేట్‌లో సంయుక్త కమిషనర్‌గా ఉన్న ఆజాద్‌కు ఈ ఏడాది మార్చిలో అన్నవరం ఆలయ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. గత నెలలో ఆయనకు ఈవోగా పోస్టింగ్ ఇచ్చారు. అనంతరం ఈవోగా చంద్రశేఖర్ ఆజాద్ తీసుకుంటున్న నిర్ణయాలు పలు వివాదాలకు కారణమయ్యాయి. దీంతో ఆయనను బదిలీ చేశారని అంటున్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబ్‌నగర్, నవంబర్ 16:ఎన్నికల్లో ప్రజలను మోసగించేందుకు బీజేపీ, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు చెబుతారని, వాటిని నమ్మొద్దని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 17వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌కు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపెడుతూ ఓట్ల కోసం అన్ని పార్టీలు వస్తాయని, ఎవరైతే అభివృద్ధి చేస్తారో వారిని ఆదరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 45 సంవత్సరాలు పాలించి అధోగతి పాలు చేసిందని విమర్శించారు. తెలంగాణను ఉద్యమ స్ఫూర్తితో సాధించిన రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు.

మాయమాటలు, వారంటీ లేని ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రాన్ని 9 ఏళ్లలో ప్రగతిపథాన నడిపించి దేశంలోనే తెలంగాణను ప్రథమంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని వివరించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే బాగుపడుతుందో ఆ పార్టీకి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. గడిచిన తొమ్మిదేళ్లలో మానుకోటను అభివృద్ధి చేసిన బానోత్ శంకర్‌నాయక్‌ను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలతారెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, కోండ్ర ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పిఎమ్-కిసాన్‌లో భాగంగా సుమారు 18 వేల కోట్ల రూపాయలతో కూడిన 15వ కిస్తీ సొమ్మును విడుదల చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 16:జన్ జాతీయ గౌరవ్ దివస్, 2023 సంబంధి వేడుకల కు గుర్తు గా ఝార్ ఖండ్ లోని ఖూంటీ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాలుపంచుకొని జనసమూహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో భాగం గా, ప్రధాన మంత్రి 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' తో పాటు ప్రధాన మంత్రి పర్టిక్యులర్ లీ వల్నరబల్ ట్రైబల్ గ్రూప్స్ డెవలప్ మెంట్ మిషన్ ' ను కూడ ప్రారంభించారు. ఆయన పిఎమ్-కిసాన్ యొక్క 15వ కిస్తీ ని కూడ విడుదల చేశారు. రైలు, రోడ్డు, విద్య, బొగ్గు, పెట్రోలియమ్ మరియు సహజ వాయువు ల వంటి అనేక రంగాల లో 7,200 కోట్ల రూపాయల విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల కు ఝార్ ఖండ్ లో శ్రీ నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడం తో పాటు ఆయా ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం చేశారు. ఈ సందర్భం లో ఏర్పాటైన ఒక ప్రదర్శన లో ఆయన కలియదిరిగారు కూడా.

భారతదేశం యొక్క రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము వద్ద నుండి ఒక వీడియో సందేశాన్ని ఈ కార్యక్రమం లో చూపించడం జరిగింది.

ఇదే కార్యక్రమం లో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ ప్రతిజ్ఞ కు సైతం ప్రధాన మంత్రి నాయకత్వం వహించారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని మొదలుపెడుతూ ఈ రోజు న తాను భగ్ వాన్ బిర్ సా ముండా యొక్క జన్మస్థలం ఉలిహాతు గ్రామాని కి వెళ్లడం, అలాగే రాంచీ లో బిర్ సా ముండా మెమోరియల్ పార్క్ కమ్ ఫ్రీడమ్ ఫైటర్ మ్యూజియమ్ ను సందర్శించిన సంగతి ని గుర్తు కు తీసుకు వచ్చారు. రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజు న ఫ్రీడమ్ ఫైటర్ మ్యూజియమ్ ను ప్రారంభించిన విషయాన్ని కూడా సు ఆయన ప్రస్తావించారు. జన్ జాతీయ గౌరవ్ దివస్ సందర్భం లో ప్రతి ఒక్క పౌరులాలు కు, ప్రతి ఒక్క పౌరుని కి శ్రీ నరేంద్ర మోదీ తన అభినందనల ను తెలియజేయడం ఒక్కటే కాకుండా శుభాకాంక్షల ను కూడా వ్యక్తం చేశారు. ఝార్ ఖండ్ స్థాపన దినం సందర్భం లో ఆయన తన శుభకామనల ను వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఝార్ ఖండ్ స్థాపన లో పూర్వ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్ పేయీ యొక్క తోడ్పాటు ను కూడా ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. ఈ రోజు న రైలు, రోడ్డు, విద్య, బొగ్గు, పెట్రోలియమ్ మరియు సహజ వాయువు వంటి వివిధ రంగాల లో చేపట్టుకొన్న అభివృద్ధి పథకాల కు గాను ఆయన ఝార్ ఖండ్ ప్రజల కు అభినందనల ను తెలియజేశారు. ఝార్ ఖండ్ ఇక 100 శాతం విద్యుదీకరణ పూర్తి అయినటువంటి రైలు మార్గాలు అందుబాటులోకి వచ్చాయి అంటూ ఆయన సంతోషాన్ని వెలిబుచ్చారు.

ఆదివాసీ స్వాభిమానం పరిరక్షణ కోసం భగ్ వాన్ బిర్ సా ముండా జరిపిన ప్రేరణదాయకం అయినటువంటి పోరాటాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, అనేక మంది ఆదివాసి వీరుల తో ఝార్ ఖండ్ గడ్డ కు గల అనుబంధాన్ని వివరించారు. తిల్ కా మాంఝి, సిద్దు కాన్హు, చండ్ భైరవ్, ఫులో ఝానో, నీలాంబర్, పీతాంబర్, జట్ రా తానా భగత్ మరియు ఆల్బర్ట్ ఎక్కా గారు ల వంటి ఎంతో మంది వీరులు ఈ నేల గర్వపడేటట్టు చేశారు అని ఆయన అన్నారు. దేశం లో మూల మూల న జరిగిన స్వాతంత్ర్య సమరం లో ఆదివాసి యోధులు పాలుపంచుకొన్నారు అని ప్రధాన మంత్రి చెప్తూ, మాన్ గఢ్ ధామ్ కు చెందిన గోవింద్ గురు, మధ్య ప్రదేశ్ కు చెందిన తాంత్యా భీల్, ఛత్తీస్ గఢ్ కు చెందిన భీమా నాయక్, అమరుడు వీర్ నారాయణ్ సింహ్, వీర్ గుండాధుర్, మణిపుర్ కు చెందిన రాణి గైదిన్ లియు, తెలంగాణ కు చెందిన వీరుడు రాంజీ గోండ్, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన అల్లూరి సీతారామ రాజు, గోండ్ ప్రదేశ్ కు చెందిన రాణి దుర్గావతి లను గురించి చెప్పారు. అటువంటి మహనీయుల పట్ల ఉపేక్ష విచారకరం అని ప్రధాన మంత్రి అంటూ, ఈ వీరుల ను అమృత్ మహోత్సవ సందర్భం లో స్మరించుకొంటున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఝార్ ఖండ్ తో వ్యక్తిగతం గా తనకు ఉన్న బంధాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఆయుష్మాన్ యోజన ను ఝార్ ఖండ్ నుండే మొదలుపెట్టడం జరిగిందని గుర్తు కు తీసుకు వచ్చారు.

ఝార్ ఖండ్ లో ఈ రోజు న రెండు చరిత్రాత్మకమై నటువంటి కార్యక్రమాల ను ప్రారంభిం చుకోవడం జరుగుతున్నదని ఆయన అన్నారు. వాటి లో ఒకటోది వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అని అది ప్రభుత్వ లక్ష్యాల ను నెరవేర్చేటటువంటి ఒక సాధనం గా ఉండగలదన్నారు. రెండోది పిఎమ్ జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ అని అది అంతరించిపోయే దశ లో ఉన్న తెగల ను కాపాడి వాటి ని పెంచి పోషిస్తుందని ఆయన చెప్పారు.

వికసిత్ భారత్ యొక్క ఈ యొక్క 'అమృత స్తంభాలు నాలుగింటి' పై దృష్టి ని కేంద్రీకరించవలసిన అవసరం ఉంది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఆ నాలుగు స్తంభాలు ఏవేవి అంటే అవి మహిళా శక్తి, భారతదేశం యొక్క ఆహార సృష్టికర్తలు, దేశం లోని యువత , ఇక చివరగా భారతదేశం లోని నవ మధ్య తరగతి మరియు పేద ప్రజానీకం అని వివరించారు. అభివృద్ధి కి ఆధారమైన స్తంభాల ను బలపరచడం కోసం మన లో ఉన్నటువంటి సామర్థ్యం మీద భారతదేశం లో అభివృద్ధి యొక్క స్థాయి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. నాలుగు స్తంభాల ను బలపరచడం కోసం ప్రస్తుత ప్రభుత్వం గడచిన 9 సంవత్సరాల లో చేసిన ప్రయాస లు మరియు కార్యాల పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

దేశంలో 13 కోట్ల మందికిపైగా ప్రజలను పేదరికం నుంచి విముక్తం చేయడం ద్వారా ప్రభుత్వం సాధించిన అద్భుత విజయాన్ని ప్రధాని మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా అధికశాతం ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు కూడా లేవని చెబుతూ- ''మేము 2014లో అధికారంలోకి వచ్చాక మా సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆనాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పేదలు ఆశలు వదిలేసుకున్నారని తెలిపారు.

అయితే, "ప్రస్తుతం మా ప్రభుత్వం సేవా స్ఫూర్తితో కృషికి శ్రీకారం చుట్టింది" అన్నారు. పేదలు, అణగారిన వర్గాలకు నేడు ఇంటి ముంగిటే సౌకర్యాలు కల్పనను ప్రభుత్వ ప్రాథమ్యంగా నిర్దేశించుకున్నామని ఆయన తెలిపారు. పరివర్తన దిశగా తమ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే ఇందుకు కారణమని పేర్కొన్నారు. అలాగే 2014కు ముందు గ్రామీణ పరిశుభ్రత పరిధి 40 శాతం మాత్రమే కాగా, నేడు సంతృప్త స్థాయి లక్ష్యంగా దేశం ముందడుగు వేస్తున్నదని ప్రధానమంత్రి చెప్పారు. మరోవైపు 2014 నుంచీ తమ ప్రభుత్వం సాధించిన ఇతర విజయాలను ఆయన ఏకరవు పెట్టారు. ఈ మేరకు గ్రామాల్లో వంటగ్యాస్ కనెక్షన్లు 50-55 శాతం నుంచి దాదాపు 100 శాతానికి చేరాయన్నారు.

బాలలకు ప్రాణరక్షక టీకాలు 55 శాతం నుంచి 100 శాతం పూర్తయ్యాయని, స్వాతంత్ర్యం తర్వాత ఏడు దశాబ్దాల్లో 17 శాతంగా ఉన్న నీటి సరఫరా కనెక్షన్లు నేడు 70 శాతానికి పెరిగాయని తెలిపారు. "అణగారిన వర్గాలే తన ప్రాథమ్యంగా మోదీ సంకల్పం ప్రకటించుకున్నాడు" అని ఆయన వ్యాఖ్యానించారు. పేదరికం, కష్టనష్టాలతో కూడిన తన జీవితానుభవమే అణగారిన వర్గాల ప్రజలతో తన అనుబంధాన్ని బలోపేతం చేసిందని, తద్వారా వారు ప్రభుత్వ ప్రాథమ్యంగా మారారని ప్రధాని చెప్పారు. "అణగారిన వర్గాల రుణం తీర్చుకోవడానికే నేనివాళ భగవాన్ బిర్సా ముండా జన్మభూమికి వచ్చాను" అని ఆయన వివరించారు.

తక్షణ ఫలితాల కోసం ఆరాటపడకుండా చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్వేషణకే ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిందని శ్రీ మోదీ అన్నారు. తరతరాలుగా శాపగ్రస్తుల్లా అంధకారంలో మగ్గిన 18 వేల గ్రామాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యుదీకరణను ఈ సందర్భంగా ఉదాహరించారు.

ఎర్రకోట బురుజుల నుంచి ఇచ్చిన హామీ మేరకు నిర్దిష్ట వ్యవధిలోనే ఈ విద్యుదీకరణ పూర్తయిందని గుర్తుచేశారు. అలాగే వెనుకబడినవిగా ముద్ర వేయబడిన 110 జిల్లాల్లో విద్య, ఆరోగ్యం, జీవన సౌలభ్యం వంటి కీలక పారామితులన్నింటిలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ఈ మేరకు గిరిజనం అధికంగాగల జిల్లాలుసహా అమలు చేసిన ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమం పరివర్తనాత్మక మార్పులు తెచ్చిందని ఆయన చెప్పారు. ''ఆకాంక్షాత్మక జిల్లాల విజయం ప్రాతిపదికగా ప్రస్తుతం ఆకాంక్షాత్మక సమితుల కార్యక్రమం చేపట్టాం" అని ఆయన చెప్పారు.

'దేశంలోని ఏ పౌరుడి విషయం లోనైనా వివక్షకుగల అన్ని అవకాశాలనూ రూపుమాపితేనే నిజమైన లౌకికత సిద్ధిస్తుంది" అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనం ప్రతి ఒక్కరికీ ఒకే స్థాయిలో అందినప్పుడే సామాజిక న్యాయానికి భరోసా ఇచ్చినట్లు కాగలదన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతి నేపథ్యంలో నేడు ప్రారంభమై వచ్చే ఏడాది జనవరి 26 వరకూ కొనసాగనున్న 'వికసిత భారతం సంకల్ప యాత్ర'కు స్ఫూర్తి ఇదేనన్నారు. "ఈ ప్రయాణంలో ప్రభుత్వం దేశంలోని ప్రతి గ్రామానికీ విప్లవాత్మక రీతిలో చేరువ అవుతుంది. ప్రతి పేద-అణగారిన వర్గాల వ్యక్తినీ పథకాల లబ్ధిదారులుగా మారుస్తుంది" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.

ప్రభుత్వం 2018లో గ్రామ స్వరాజ్ అభియాన్ నిర్వహించడాన్ని ప్రధాని గుర్తుచేశారు. ఆ కార్యక్రమంలో భాగంగా ఏడు ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం వెయ్యి మంది అధికారులను గ్రామాలకు పంపామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇప్పుడు వికసిత భారతం సంకల్ప యాత్ర కూడా విజయవంతం కాగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. "దేశంలోని ప్రతి పేదకూ ఉచిత రేషన్ కార్డు, ఉజ్వల పథకం కింద వంటగ్యాస్ కనెక్షన్, ఇళ్లకు విద్యుత్ సరఫరా, కొళాయి కనెక్షన్, ఆయుష్మాన్ కార్డు, పక్కా ఇల్లు సంతృప్త స్థాయిలో సమకూరే రోజు కోసం నేను ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని చెప్పారు. ప్రతి రైతు, కార్మికుడు పెన్షన్ పథకంలో చేరడం, యువతరం తమ కలల సాకారం దిశగా ముద్రా యోజనను సద్వినియోగం చేసుకోవడంపై తన దృక్పథాన్ని ప్రధాని మోదీ వివరించారు. ఈ మేరకు ''దేశంలోని పేద-అణగారిన, మహిళా, యువతరం, అన్నదాతలకు మోదీ ఇస్తున్న హామీయే వికసిత భారతం సంకల్ప యాత్ర" అని ఆయన పేర్కొన్నారు.

వికసిత భారతం సంకల్పానికి కీలక పునాది 'ప్రధానమంత్రి జన్మన్' లేదా 'ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహాభియాన్' అని ఆయన నొక్కిచెప్పారు. గిరిజన సమాజ అభ్యున్నతి కోసం తొలిసారి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు సహా ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించిన ఘనత అటల్ జీ ప్రభుత్వానిదేనన్నారు. మునుపటితో పోలిస్తే గిరిజన సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు 6 రెట్లు పెంచామని తెలిపారు. 'పిఎం జన్మన్' ద్వారా గిరిజన సమాజాలకు, ఆదిమ తెగలకు ప్రభుత్వం చేరువవుతుందని, వీరిలో అధికశాతం నేటికీ అటవీ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారని ప్రధాని గుర్తుచేశారు. దేశంలోని 22 వేలకుపైగా గ్రామాల్లో నివసించే లక్షలాది జనాభాగల 75 గిరిజన సమాజాలు, ఆదిమ తెగలను ప్రభుత్వం గుర్తించిందని ఆయన పేర్కొన్నారు. "గత ప్రభుత్వాలు అంకెలు మాత్రమే జోడించాయి. కానీ, నేను అలా కాకుండా జీవితానుసంధానం కోసం కృషి చేస్తున్నాను. ఈ లక్ష్యంతోనే ఇవాళ 'పిఎం జన్మన్' ప్రారంభమైంది" అని ప్రధాని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం ?24,000 కోట్లు ఖర్చు చేయనుందని వెల్లడించారు.

దేశంలోని గిరిజనుల అభ్యున్నతిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృఢ సంకల్పం, అంకితభావంపై ప్రధాని ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా చోదక ప్రగతికి ఆమె స్ఫూర్తిదాయక ప్రతీక అని ఆయన కొనియాడారు. ఇటీవలి కాలంలో మహిళల నేతృత్వంలో ప్రగతికి సంబంధించి చేపట్టిన చర్యలను ప్రధాని వివరించారు. "మా ప్రభుత్వం వారి జీవితంలోని ప్రతి దశనూ పరిగణనలోకి తీసుకుని వివిధ పథకాలను రూపొందించింది" అని చప్పారు. ఈ మేరకు 'బేటీ బచావో-బేటీ పఢావో, పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సైనిక పాఠశాలలు-రక్షణ అకాడమీలో ప్రవేశం' వంటివాటిని ఆయన ఉదాహరించారు. అలాగే ముద్ర యోజన లబ్ధిదారులలో 70 శాతం మహిళలేనని, మహిళలు-స్వయం సహాయ సంఘాలకు రికార్డు స్థాయిలో ఆర్థిక సహాయం అందించడంతోపాటు మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చామని, ఇవన్నీ వారి జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయని తెలిపారు. "ఈ రోజు భాయ్ దూజ్ పవిత్ర పర్వదినం. ఈ నేపథ్యంలో దేశంలోని సోదరీమణులందరి ముందంజకుగల అన్ని అవరోధాలనూ తొలగిస్తామని మా ప్రభుత్వం తరఫున మీ సోదరుడుగా నేను హామీ ఇస్తున్నాను. వికసిత భారతం నిర్మాణంలో మహిళా శక్తి అమృత స్తంభానిదే కీలక పాత్ర'' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

వికసిత భారతం సాధన దిశగా పయనంలో ప్రతి వ్యక్తి సామర్థ్యాన్నీ సద్వినియోగం చేసుకోవడంపై కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను 'పిఎం విశ్వకర్మ యోజన' స్పష్టం చేస్తోందని శ్రీ మోదీ చెప్పారు. విశ్వకర్మ మిత్రులందరికీ ఆధునిక శిక్షణతోపాటు అనువైన పరికరాలను కూడా ఈ పథకం కింద అందిస్తామని చెప్పారు. "ఈ పథకం కోసం ?13,000 కోట్లు కేటాయించాం" అని ప్రధాని వెల్లడించారు.

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో ఇవాళ 15వ విడత నిధులు జమ చేసిన నేపథ్యంలో ఈ పథకం కింద ఇప్పటిదాకా ?2,75,000 కోట్లకు పైగా బదిలీ చేసినట్లు ప్రధానమంత్రి తెలిపారు. పశుపోషకులు, మత్స్యకారుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డ్, పశువులకు ఉచిత టీకాల కోసం ప్రభుత్వం ?15,000 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. చేపల పెంపకాన్ని ప్రోత్సహించే దిశగా మత్స్య సంపద యోజన కింద ఆర్థిక సహాయంతోపాటు దేశంలో 10 వేల కొత్త రైతు ఉత్పత్తిదారు సంస్థల ఏర్పాటు గురించి కూడా ఆయన ప్రస్తావించారు. రైతులకు మార్కెట్‌ను మరింత అందుబాటులోకి తేవడం ద్వారా వారి ఖర్చులు తగ్గాయన్నారు. ఇక 2023ను అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరంగా నిర్వహించుకోవడం, 'శ్రీ అన్న' (చిరుధాన్యాల)ను విదేశీ విపణులకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని కూడా ప్రధాని మోదీ వివరించారు.

జార్ఖండ్‌లో నక్సలైట్ల హింసా కాండను గణనీయంగా తగ్గించడమే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రధాన కారణమని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడి త్వరలో 25 ఏళ్లు పూర్తికానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 25 పథకాల సంతృప్తస్థాయి అమలు లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా రాష్ట్రాభివృద్ధికి కొత్త ఉత్తేజం లభిస్తుందని, జీవన సౌలభ్యం ఇనుమడిస్తుందని చెప్పారు. "విద్యారంగం విస్తరణతోపాటు యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని పేర్కొన్నారు. విద్యార్థులు తమ మాతృభాషలో వైద్య, ఇంజినీరింగ్ విద్యాభ్యాసం చేసేందుకు ఆధునిక జాతీయ విద్యా విధానం వీలు కల్పిస్తుందని శ్రీ మోదీ వివరించారు. దేశవ్యాప్తంగా గడచిన తొమ్మిదేళ్లలో 300కుపైగా కొత్త విశ్వవిద్యాలయాలు, 5,500 కొత్త కళాశాలలు ఏర్పాటయ్యాయని తెలిపారు. డిజిటల్ భారతం కార్యక్రమం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. అలాగే భారతదేశం లక్షకుపైగా అంకుర సంస్థలతో ప్రపంచంలో మూడో అతిపెద్ద అంకుర పర్యావరణ వ్యవస్థగా అవతరించిందని గుర్తుచేశారు. రాంచీలోని 'ఐఐఎం' ప్రాంగణంలో, ధన్‌బాద్‌లోని ఐఐటీ-ఐఎస్ఎంలో కొత్త హాస్టళ్ల ప్రారంభోత్సవం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు.

చివరగా- అమృత కాలంలోని నాలుగు అమృత స్తంభాలు... 'భారత మహిళా శక్తి, యువశక్తి, వ్యవసాయ శక్తి, పేద-మధ్యతరగతి శక్తి' దేశాన్ని కొత్త శిఖరాలకు చేర్చడమేగాక వికసిత భారతంగా రూపుదిద్దగలవన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జార్ఖండ్ గవర్నర్ శ్రీ సి.పి.రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హేమంత్ సోరెన్, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అర్జున్ ముండా తదితరులు పాల్గొన్నారు.

నేపథ్యం - వికసిత భారతం సంకల్ప యాత్ర

ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల ప్రయోజనాలు నిర్దేశిత లబ్ధిదారుల ందరికీ నిర్దిష్ట వ్యవధిలో చేరేలా చూడటం ద్వారా సంతృప్త స్థాయిని సాధించేందుకు ప్రధానమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ లక్ష్యం సాధించడమే పరమావధిగా గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం నాడు 'వికసిత భారతం సంకల్ప యాత్ర'కు ఆయన శ్రీకారం చుట్టారు.

ప్రజలకు చేరువ కావడం, అవగాహన కల్పించడం, పారిశుద్ధ్య సౌకర్యాలు, పరిశుభ్ర తాగునీరు, నిత్యావసర ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, వంటగ్యాస్ సిలిండర్లు, పేదలకు ఇళ్లు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను సంపూర్ణంగా అందించడంపై ఈ యాత్ర ప్రధానంగా దృష్టి సారిస్తుంది. యాత్ర సందర్భంగా సేకరించే వివరాల ప్రాతిపదికన సంభావ్య లబ్ధిదారుల నమోదు చేపడతారు. కాగా, వికసిత భారతం సంకల్ప యాత్ర ప్రారంభ సూచికగా జార్ఖండ్‌లోని ఖుంటిలో 'ఐజిసి' (సమాచార -విద్యా- కమ్యూ నికేషన్) వాహనాలను ప్రధానమంత్రి జెండా ఊపి సాగనంపారు. గిరిజన ప్రాబల్యంగల జిల్లాల నుంచి మొదలైన ఈ యాత్ర 2024 జనవరి 25 నాటికి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలకూ విస్తరిస్తుంది.

బీసీలకు ద్రోహం చేసిన బీజేపీ, బిఆర్ఎస్‌లను తరిమికొట్టాలి

- జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ

హైదరాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); దేశంలో కులగణన చేపట్టాక బీసీల విద్య, ఉద్యోగ అవకాశాలు మోడీ ప్రభుత్వం దెబ్బతీసిందని, రాష్ట్రంలో బీసీల ఓట్లతో గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు స్కాలర్ షిప్స్, రుణాలు, సంక్షేమ పథకాలు అందించక బీసీల అభివృద్ధిని అడ్డుకుందని దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ బీసీ లకు ద్రోహం చేశాయని, వాటిని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి తరిమికొట్టాలని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. హైదరాబాద్ తన కార్యాలయం నుండి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గత పది సంవత్సరాలలో దేశంలో మోడీ కార్పొరేట్ మిత్రులు, కేసీఆర్ కుటుంబమే బాగు పడ్డారని, ఈ ఇద్దరు తోడు మోసగాళ్లు బీసీలకు చేసింది ఏమిలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేపడుతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చాడని, రాష్ట్రంలో 50 శాతం జనాభా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ విడుదల చేసిందని, బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక, అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. మోడీ మోసపూరిత వాగ్దానాలు, కెసిఆర్ మాయమాటలు నమ్మి బీసీలు మోసపోవద్దని, కాంగ్రెస్ ను గెలిపించి మన హక్కులను సాధించుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ నెల 17 నుండి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్రలు నిర్వహించి బీసీలకు బీజేపీ బిఆర్ఎస్ చేసిన దోహాలను బీసీ ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని ఆళ్ల రామకృష్ణ వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిర్మల్ మాస్టర్ ప్లాన్ రద్దు

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

నిర్మల్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిర్మల్ మాస్టర్ ప్లాన్ రద్దు చేసే బాధ్యత తనదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు నిర్మల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... "ఇంద్రకరణ్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో ఓడించి బొందపెట్టడానికి వేలాదిగా తరలి వచ్చిన మీకు అభినందనలు. తెలంగాణలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. అందుకే జెండాలు ఎజెండాలు, గ్రూపులు గుంపులు పక్కనబెట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. ఆనాడు చెప్పిన.. ఈనాడు చెబుతున్నా.. కొడంగల్ లాగే నిర్మల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దోచుకుండు. మామా అల్లుళ్ల చేతిలో చిక్కుకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అన్యాయానికి గురైంది. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్ ఎడారిగా మారింది. నిర్మల్ మాస్టర్ ప్లాన్ మీ మెడ మీద కత్తిలా వేలాడుతుంది. ఎన్నికల కోసం మాస్టర్ ప్లాన్‌ను తాత్కాలికంగా వాయిదా వేశారు. మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తే మాస్టర్ ప్లాన్ పేరుతో మీ భూములు గుంజుకుంటారు. మంత్రిగా ఉండి కూడా ఇంద్రకరణ్‌రెడ్డి ఇక్కడి ప్రజలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు. అలాంటి ఇంద్రకరణ్‌రెడ్డికి ఎందుకు ఓటు వేయాలి. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరి రావుకు ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి. శ్రీహరిరావుకు ఓటు వేస్తే.. రేవంతన్నకు వేసినట్లే.. సోనియమ్మకు వేసినట్లే. సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. ఔర్ ఏక్ దక్కా.. కాంగ్రెస్ పక్కా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

మిత్రపక్షాల ఐక్యతతో కాంగ్రెస్‌దే గెలుపు

- సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మిత్రపక్షాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే కచ్చితంగా విజయం సాధిస్తామని సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఈరోజు జిల్లా కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమాన్ని కోరుకునే కమ్యూనిస్టు పార్టీలు పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఈ ఎన్నికల్లో 6 గ్యారంటీలతో రాష్ట్ర ప్రజల సమగ్ర సంక్షేమానికి కృషి చేయాలని సంకల్పించిన కాంగ్రెస్ పార్టీ విజయానికి కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు ఐక్యంగా కలిసి పనిచేయాలన్నారు. ఈ కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజాద్ అలీ మున్సిపల్ ఫ్లోర్ కక్కిరేణి శ్రీనివాసు సిపిఐ పట్టణ కార్యదర్శి భూరా వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు మురగుండ్ల లక్ష్మయ్య కంభంపాటి రాము దంతాల రాంబాబు,చామల అశోక్ నిమ్మల ప్రభాకర్,పెంద్ర వెంకన్న వాడపల్లి వెంకన్న గోపగాని రవి ఏడెల్లి శ్రీకాంత్ ఖంబంపటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు నా పక్షంలో ఉన్నారు - పక్కా గెలుస్తాం

-సికిం

తిరుమలాయపాలెం ఎన్నికల ప్రచారంలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి కామెంట్స్..

ఖమ్మం, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణా రాష్ట్రంలో రెండు సార్లు కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేశారు...రెండు సార్లు ముఖ్యమంత్రి అయి తెలంగాణాకు ఏం చేశాడు...తెలంగాణ తెచ్చుకుంది కేసీఆర్ దోచుకోడానికేనా అన్నట్లుగా ఆయన నడవడిక ఉంది..ఈనాటి పరిస్థితి చూస్తుంటే తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవన్నీ మనందరం కేసీఆర్ కు తాకట్టు పెట్టినట్లు ఉంది...నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఇళ్ళు, రేషన్ కార్డులు ఏవీ ఇవ్వలేదు...కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ప్రజలు ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలి... డిసెంబర్ తొమ్మిదవ తారీకున కాంగ్రెస్ నాయకుడే ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నరు... భూమిలేని పేదలకు సంవత్సరానికి 12వేలు ఇస్తాం..ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తాం....ఇన్ని మంచి కార్యక్రమాలు కావాలి అంటే హస్తం గుర్తుపై ఓటేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలి..

ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జిఐ)

న్యూఢిల్లీ, నవంబర్ 16:పరిశ్రమలు ఉ అంతర్గత వాణిజ్యం, వాణిజ్యం ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రోత్సాహక విభాగం 2023 నవంబర్ 14 నుండి 27 వరకు ప్రగతి మైదాన్‌లోని ITPO లో జరిగే ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో అతిపెద్ద భౌగోళిక సూచిక (GI) పెవిలియన్‌ను నిర్వహిస్తోంది. పెవిలియన్‌ని ప్రారంభించారు. గౌరవనీయులైన కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ సోమ్ ప్రకాష్ ఈరోజు జంజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా ప్రజల సందర్శనార్థం రెడ్ కార్పెట్ పరిచారు.

GI పెవిలియన్ 28 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 600 కంటే ఎక్కువ మంది కళాకారుల నుండి 200 కంటే ఎక్కువ ప్రత్యేకమైన భౌగోళిక సూచనల (GI లు) ఉత్పత్తులతో వ్యవసాయం నుండి ఆహారం నుండి చేతితో తయారు చేసిన వస్తువులు మరియు చేనేత ప్రతి వయస్సు వారి ప్రయోజనాలను తీర్చడానికి సాక్ష్యంగా ఉంది. GI ఉత్పత్తులు నిర్దిష్ట లక్షణాలను కలిగి ఉంటాయి మరియు భౌగోళిక మూలానికి ఆపాదించబడిన లక్షణాలను కలిగి ఉంటాయి.

'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' ను జెండా ఊపి ప్రారంభించిన ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ. ఎస్.అబ్దుల్ నజీర్

న్యూఢిల్లీ, నవంబర్ 16:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత ప్రభుత్వం చేపట్టిన బృహత్ ప్రజా కార్యక్రమం 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' ప్రారంభోత్సవానికి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్, శ్రీ ఎన్. అబ్దుల్ నజీర్ అల్లూరి సీతారామరాజు జిల్లా పెదలబుడు పంచాయతీ పరిధిలోని అరకులోయ రవ్వలగూడలో బుధవారం 'విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర' (ఐఈసీ) ప్రచారవాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

అరకులోయలో ఎఇఅ ప్రాచార వాహనాలు (వ్యాన్లను) జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్, శ్రీ. గా. అబ్దుల్ నజీర్,

ఆదివాసీల దుస్థితి, వారిపై జరిగే దోపిడీని గుర్తించేలా బ్రిటిష్ ప్రభుత్వాన్నిఎదిరిస్తూ భగవాన్ బిర్సా ముండా జరిపిన స్ఫూర్తిదాయక పోరాటానికి కు ఘనంగా నివాళు లర్పించిన గవర్నర్, భగవాన్ బిర్సా ముండా గిరిజనులను వారి సాంస్కృతిక మూలాలను అర్థం చేసుకోవడ ంరలో, జిల్లా కలెక్టర్, శ్రీ నిశాంత్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, భారత ప్రభుత్వ డైరెక్టర్ ఫైనాన్స్ శ్రీ శోబిత్ గుప్తా కార్యక్రమంలో పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం సందర్భంగా, పిఎం ముద్ర, పిఎం ఉపాధి కల్పన కార్యక్రమం , ఉజ్వల పథకం ఇంకా మహిళా పోరాటానికి పిలుపునిచ్చి పోరాడిన విప్లవ స్వాతంత్ర్య సమరయోధుడు 'మన్యం వీరుడు' అల్లూరి సీతారామ రాజు త్యాగాన్ని కూడా గవర్నర్ గుర్తు చేసుకున్నారు.

భగవాన్ బిర్సా ముండా జన్మస్థలమైన జార్ఖండ్‌లోని ఖుంటి నుండి 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'ను ప్రధాని ప్రారంభించడంతో పాటు గణనీయమైన గిరిజన జనాభాతో దేశవ్యాప్త వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అనేక ప్రాంతాలలో ప్రారంభించారు.

ప్రారంభంలో, యాత్ర –అల్లూరి సీతారాం రాజు జిల్లా, పార్వతీపురం మన్యం – గణనీయమైన గిరిజన జనాభాను కలిగి ఉన్న ఈ రెండు జిల్లాలలో సాగనుంది. వివిధ పథకాలకు అర్హులైనప్పటికీ ఇంతవరకు సరైన లబ్ధి పొందని బలహీన వర్గాలకు ప్రభుత్వ పతకాలు చేరువ చేయడమే ఈ యాత్ర లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్, పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం మండలాల్లో ఐఈసీ ప్రచార వాహనాన్ని తరలించనున్నారు.

వ్యాన్‌లు, దేశం వృద్ధి ఇంకా శ్రేయస్సు కోసం భాగస్వామ్య నిబద్ధతతో, మరింత సమగ్రమైన, అభివృద్ధి చెందిన భారతదేశ దిశగ ప్రముఖ కేంద్ర పథకాలను అభివృద్ధి పదాన ? ఒక ముఖ్యమైన అడుగుగా ప్రచారం చేస్తాయి.

హిందీ భాషతో పాటు అన్ని రాష్ట్రాల అధికారిక భాషలలో ఆడియో విజువల్స్, కరపత్రాలు, సమాచార పుస్తకాలు ఇంకా ఫ్లాగ్‌షిప్ స్టాండీల ద్వారా సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి ఎఇఅ వ్యాన్‌లు రూపొందించారు.పథకాల లబ్ధిదారుల అనుభవాన్ని పంచుకోవడం, ప్రగతిశీల రైతులతో పరస్పర చర్య, ఆయుష్మాన్ కార్డ్, జల్ జీవన్ మిషన్, జన్ ధన్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ఓడిఎఫ్ ప్లస్ హోదా వంటి పథకాలలో 100% సంతృప్తిని సాధించిన గ్రామ పంచాయతీల విజయాల వేడుకలు వంటి ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు. , సాధికారతకు ఆర్థిక సహాయం కింద అర్హులైన వ్యక్తులకు ప్రయోజనాలు అందుతాయి.

ఈ సందర్భంగా అధికారులు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రతిజ్ఞ చేయించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లా ఎల్విన్‌పేట, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో ఐఈసీ ప్రచార వాహనాన్ని తరలించనున్నారు.

వ్యాన్‌లు, దేశం వృద్ధి ఇంకా శ్రేయస్సు కోసం భాగస్వామ్య నిబద్ధతతో, మరింత సమగ్రమైన, అభివృద్ధి చెందిన భారతదేశ దిశగ ప్రముఖ కేంద్ర పథకాలను అభివృద్ధి పదాన ? ఒక ముఖ్యమైన అడుగుగా ప్రచారం చేస్తాయి.

హిందీ భాషతో పాటు అన్ని రాష్ట్రాల అధికారిక భాషలలో ఆడియో విజువల్స్, కరపత్రాలు, సమాచార పుస్తకాలు ఇంకా ఫ్లాగ్‌షిప్ స్టాండీల ద్వారా సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి ఎఇఅ వ్యాన్‌లు రూపొందించారు.పథకాల లబ్ధిదారుల అనుభవాన్ని పంచుకోవడం, ప్రగతిశీల రైతులతో పరస్పర చర్య, ఆయుష్మాన్ కార్డ్, జల్ జీవన్ మిషన్, జన్ ధన్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ఓడిఎఫ్ ప్లస్ హోదా వంటి పథకాలలో 100% సంతృప్తిని సాధించిన గ్రామ పంచాయతీల విజయాల వేడుకలు వంటి ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు. , అక్కడికక్కడే క్విజ్ పోటీలు, డ్రోన్ ప్రదర్శన, ఆరోగ్య శిబిరాలు, మేరా యువ భారత్ వాలంటీర్ నమోదు మొదలైనవి క్షేత్ర కార్యక్రమాల భాగంగా ఉంటాయి.

దేశవ్యాప్త ప్రచారం, హమారా సంకల్ప్ వికసిత్ భారత్, బృహత్ ప్రజా సంపర్క కార్యక్రమాల్లో ఒకటి, కేంద్రీకృత కార్యక్రమాలతో ప్రజలను చేరుకోవడం, వారికి అవగాహన కల్పించడం, ఇంకా పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్ల అందుబాటు వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించడం ద్వారా 2 నెలల పాటు ఈ ప్రచారం కొనసాగుతుంది. వంటగ్యాస్ సిలిండర్లు, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు మొదలైనవి ఇతర ప్రచార అంశాలు.

ఇది చివరికి 25 జనవరి 2024 నాటికి దేశంలోని ప్రతి జిల్లాను చుట్టి రావడం ద్వారా 2.55 లక్షల గ్రామ పంచాయతీలు ఇంకా 3,600 కంటే ఎక్కువ పట్టణ స్థానిక సంస్థలను ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.మొత్తం ప్రచారం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా ఇంకా స్థానిక అధికారుల చొరవతో, తత్సంబంధ బాధ్యతలతో మొత్తం ప్రభుత్వ ప్రతిష్టాత్మక విధానంగా అమలు అవుతుంది.

ఇండో-పసిఫిక్ అనేక క్లిష్ట వేలాడే పరిస్థితులతో పేలుడు గ్లోబల్ దృష్టాంతాన్ని ఎదుర్కొంటోంది - వైస్ ప్రెసిడెంట్

న్యూఢిల్లీ, నవంబర్ 16:ఉపాధ్యక్షుడు శ్రీ జగదీప్ ధన్‌ఖర్ ఈ రోజు సముద్రాలలోని అపారమైన సంపదను ప్రపంచ క్రీడాకారుల మధ్య పోటీకి కొత్త సరిహద్దుగా మారుస్తుందని హైలైట్ చేశారు మరియు సముద్రాలు మరియు దాని ఆస్తులపై వాదనలు చేసే అవకాశాలను నియంత్రించడానికి నియంత్రణ పాలన మరియు దాని సమర్థవంతమైన అమలు యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. .

ఈరోజు న్యూ ఢిల్లీలో జరిగిన ''ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సంభాషణ'' యొక్క 2023 ఎడిషన్‌లో కీలకోపన్యాసం చేస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, భారతదేశం స్వేచ్ఛా మరియు శాంతియుత పాలన-ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని బహిరంగ మరియు అనియంత్రిత ప్రవాహంతో కోరుకుంటుందని విపి అన్నారు. చట్టబద్ధమైన చట్టబద్ధమైన వాణిజ్యం. స్థాపించబడిన అంతర్జాతీయ చట్టాలు మరియు సమావేశాలకు అనుగుణంగా నావిగేషన్ మరియు ఓవర్-ఫ్లైట్ కోసం స్వేచ్ఛ కోసం పిలుపునిస్తూ, శ్రీ ధన్‌ఖర్ ఇలా నొక్కిచెప్పారు, "సముద్ర వనరులు మరియు సముద్రపు పడకల యొక్క స్థిరమైన మరియు సమానమైన దోపిడీ కోసం మేము ఇఇజడ్ పై హక్కును గౌరవించే ఒక న్యాయమైన ప్రపంచ నియంత్రణ పాలనను కోరుకుంటున్నాము. అధిక సముద్రాలలో."

ప్రపంచ శాంతి మరియు సామరస్యానికి స్థిరీకరణ కారకంగా భారతదేశం అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించడం గురించి వివరించిన ఉపరాష్ట్రపతి, ప్రపంచ క్రమాన్ని నిర్ధారించడానికి మనం ముందు నుండి నాయకత్వం వహించేలా చూడడానికి భారతదేశం కీలకమైన ఉ నిర్మాణాత్మక పాత్ర పోషించాలని ఉద్ఘాటించారు. "మీరు శాంతిని అమలు చేయలేరు, మీరు శాంతి చర్చలు చేయలేరు, మీరు బలహీనమైన స్థానం నుండి శాంతిని ఆశించలేరు. మీరు బలంగా ఉండాలి మరియు మీరు అన్ని ప్రాథమిక విషయాలపై బలంగా ఉండాలి. ప్రస్తుత దృష్టాంతంలో భారతదేశం దీనికి బాగా సరిపోతుంది, "అన్నారాయన.

ప్రపంచం ప్రస్తుతం రెండు తీవ్రమైన మంటలను ఎదుర్కొంటుందని మరియు సొరంగం చివర కాంతి కనిపించడం లేదని పేర్కొన్న ఎఖ, పరిష్కారాన్ని కనుగొనడానికి బాక్స్ వెలుపల ఆలోచించాలని నిపుణులకు పిలుపునిచ్చారు. ఇతర దేశాలు ఏకతాటిపైకి వస్తేనే సార్వభౌమాధికార దేశం యొక్క దురాశను అణచివేయగలమని, సహకార భద్రత మరియు వినూత్న భాగస్వామ్యాలు ముందుకు మార్గమని శ్రీ ధంఖర్ అన్నారు. "ఇదొక్కటే మార్గం. ఏ దేశం ఒంటరిగా నిలబడదు, ఐక్యతతో చర్య తీసుకోవాలి, ''అని ఆయన ఉద్ఘాటించారు.

ఉపరాష్ట్రపతి తన ప్రసంగంలో మానవాళిలో ఆరవ వంతు ఉన్న భారతదేశానికి యుఎన్ఎస్సిలో న్యాయంగా ప్రాతినిధ్యం వహించడం లేదని తన బాధను మరియు వేదనను వ్యక్తం చేశారు, ఇది ఈ ప్రపంచ సంస్థ యొక్క సామర్థ్యాన్ని ఖచ్చితంగా తగ్గిస్తుంది. మనం దానిపై కూడా దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన నొక్కి చెప్పారు.

ఏ1 రోబోటిక్స్, డ్రోన్‌లు మరియు హైపర్‌సోనిక్ ఆయుధాల వంటి విఘాతం కలిగించే సాంకేతికతలను ప్రస్తావిస్తూ, ఈ డొమైన్‌ల యొక్క పరాక్రమం మరియు నైపుణ్యం భవిష్యత్తులోని వ్యూహాత్మకమైనవి మరియు లేనివి నిర్ణయిస్తాయని విపి అన్నారు. ఈ విషయంలో, పాశ్చాత్య దేశాలలో జరుగుతున్నట్లుగా, భారతీయ కార్పొరేట్ రంగం ముందుకు రావాలని, పౌర మరియు సైనిక దళాలతో కలుస్తూ, అటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఉపరాష్ట్రపతి "భారతదేశం యొక్క ఆర్థిక పరాక్రమం పెరిగేకొద్దీ, ప్రపంచ మరియు ప్రాంతీయ వ్యవహారాలలో మన వాటాలు కూడా సవాళ్లతో కూడుకున్నవి" అని పేర్కొన్నారు మరియు భారతదేశం యొక్క స్థానాన్ని సిద్ధంగా, పునరుజ్జీవింపజేయడం మరియు సంబంధితంగా బలోపేతం చేయడానికి ఈ ప్రాంతంలో భద్రతా చర్యల కోసం వ్యూహాన్ని రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలోని దేశాలలో వాటాదారు.

'వసుధైవ్ కుటుంబకం' అనే మన ప్రాచీన తత్వాన్ని ప్రస్తావిస్తూ, భారతదేశాన్ని ఒక దేశంగా శాంతికి స్థిరమైన ప్రతిపాదకుడిగా గుర్తించవచ్చు, ఎప్పుడూ విస్తరణలో నిమగ్నమై ఉండదని అన్నారు. భారతదేశం యొక్క అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం మన పోరుగువారి శాంతి మరియు స్థిరత్వం చాలా ముఖ్యమైనదని కూడా ఆయన నొక్కిచెప్పారు.

వాటాదారులు మరియు వ్యూహాత్మక ఆలోచనా ట్యాంకుల మధ్య ఈ పరస్పర చర్యను నిర్వహించినందుకు భారత నావికాదళాన్ని అభినందిస్తూ, విపి అంతర్జాతీయ వ్యవస్థ యొక్క మెటాఫిజిక్స్‌ను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని మరియు ఘర్షణలను అరికట్టడానికి మరియు పరిష్కరించడానికి ఊహాజనిత మార్గాల్లో దౌత్యాన్ని పునరుజ్జీవింపజేయడం మరియు నిరోధాన్ని ఎలా పటిష్టం చేయాలనే దానిపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఇండో-పసిఫిక్ ప్రాంతం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపుతూ, ఇండో-పసిఫిక్‌లో వాణిజ్యం మరియు కనెక్టివిటీ నిర్వహణను సజావుగా సాగించకుండా చేయగల అనేక క్లిష్ట హ్యాంగింగ్ పరిస్థితులతో మనం పేలుడు గ్లోబల్ దృష్టాంతాన్ని ఎదుర్కొంటున్నామని ఆయన గమనించారు. ''ఈ భయానక పోకడలను కలిగి ఉండటానికి సవాళ్లను ఎదుర్కోవటానికి వ్యూహం యొక్క పరిణామం మొత్తం మానవాళి సంక్షేమానికి ప్రాధాన్యత" అని ఆయన నొక్కిచెప్పారు.

అన్ని సాంకేతిక పురోగతులు ఉన్నప్పటికీ పైరసీ మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఇప్పటికీ సవాలుగా ఉందని ప్రస్తావిస్తూ, వీటి ద్వారా వచ్చే సంపదను రాష్ట్రేతర వ్యక్తులు శాంతి మరియు సామరస్యానికి భంగం కలిగించడానికి ఉపయోగిస్తున్నారని శ్రీ ధంఖర్ పేర్కొన్నారు. "ప్రపంచ శాంతి ప్రయత్నాలలో రాష్ట్రేతర నటులు గొప్ప ప్రతికూల జోక్యాలుగా ఉద్భవించారు. వాటిని తటస్థీకరించడానికి వ్యక్తిగత ప్రయత్నాలు సరిపోకపోవచ్చు. ఐక్యతతో, దృఢమైన మరియు తుది యంత్రాంగంలో మాత్రమే వాటిని ఎదుర్కోవచ్చు, ''అని ఆయన గమనించారు.

ఈ సందర్భంగా, కెప్టెన్ హిమాద్రి దాస్ రచించిన "బిల్డింగ్ పార్టనర్‌షిప్: ఇండియా ఉ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఫర్ మారిటైమ్ సెక్యూరిటీ" అనే పుస్తకాన్ని కూడా ఉపరాష్ట్రపతి విడుదల చేశారు.

అడ్మిరల్ ఆర్. హరి కుమార్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్, అడ్మిరల్ కరంబీర్ సింగ్, (రిటైర్డ్.), నేషనల్ మారిటైమ్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ అడ్మిరల్ ప్రదీప్ చౌహాన్, (రిటైర్డ్), నేషనల్ మారిటైమ్ ఫౌండేషన్ డైరెక్టర్ జనరల్ మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అమెరికన్ విశ్వవిద్యాలయాల నుండి ప్రముఖ విద్యావేత్తలతో రౌండ్ టేబుల్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 16:కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్, తన యుఎస్‌పర్యటనలో మూడవ రోజున సిలికాన్ వ్యాలీ వ్యవస్థాపకులు మరియు భారతీయ సంతతికి చెందిన వెంచర్ క్యాపిటలిస్టులతో సంభాషించారు. ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు భారతదేశాన్ని మెరుగైన పెట్టుబడి మార్గంగా మార్చడానికి వారి ఆలోచనలను పంచుకోవాలని కేంద్ర మంత్రి పాల్గొనేవారిని ప్రోత్సహించారు. భారతీయ స్టార్టప్ ఎకోసిస్టమ్ కోసం మంత్రి తన దృష్టిని పంచుకున్నారు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి క్లిష్టమైన మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో పని చేస్తున్న భారతదేశ యువ ప్రతిభకు సహకరించాలని మరియు సహాయం చేయాలని హాజరైన వ్యవస్థాపకులు మరియు విసిలను కోరారు.

ఆ తర్వాత, శ్రీ గోయల్ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రముఖ విద్యావేత్తలతో రౌండ్‌టేబుల్ చర్చలో పాల్గొన్నారు, ఇందులో స్టాన్‌ఫోర్డ్, జఅ బర్కిలీ, ఫ్రెస్నో స్టేట్, యుసిశాంటా క్రజ్, యుసి డేవిస్ మరియు సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యాలయం వంటి వివిధ విశ్వవిద్యాలయాల సభ్యులు వివిధ సంబంధిత ప్రపంచ సమస్యలపై చర్చించారు. . విదేశీ విశ్వవిద్యాలయాలు, స్టాన్‌ఫోర్డ్ వంటి సంస్థలతో భారతదేశం ఎలా సహకరించుకోవాలి మరియు జాయింట్ క్యాంపస్‌లను ఏర్పరచవచ్చు అనే దానిపై రౌండ్ టేబుల్ చురుకైన ఆలోచనల మార్పిడిని చూసింది.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా (ఎఅంఎ) శాన్ ఫ్రాన్సిస్కో చాప్టర్ నిర్వహించిన "చార్టింగ్ న్యూ హారిజన్స్: అంలు యుఎస్-ఇండియా పార్టనర్‌షిప్‌లో ఉత్ప్రేరకాలు" అనే కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎఅంఎ సభ్యులతో ఒక ఇంటరాక్టివ్ సెషన్‌ను కలిగి ఉంది, ఇక్కడ భారతదేశం మరియు జూ మధ్య సహకారాన్ని పెంపొందించడంలో అంలు పోషించగల పాత్రను మంత్రి నొక్కిచెప్పారు.

రోజు తర్వాతి భాగంలో, శ్రీ గోయల్, మైక్రోన్ టెక్నాలజీ CEO సంజయ్ మెహ్రోత్రా మరియు యూట్యూబ్ ఇంక్ CEO శ్రీ నీల్ మోహన్‌లతో ఒకరితో ఒకరు సమావేశాలు నిర్వహించారు. ఈ ద్వైపాక్షిక సమావేశాలలో భాగంగా, ఈ కంపెనీల అవకాశాలపై మంత్రి చర్చించారు. వారి భారతదేశ ఉనికికి సంబంధించి మరియు భారతీయ మార్కెట్లకు తమ విస్తరణలో తన మద్దతును అందించింది. మైక్రాన్‌తో తన చర్చలో, భారతదేశం యొక్క పెరుగుతున్న సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థ కంపెనీలు తమ వ్యాపారాలను సహకరించుకోవడానికి మరియు విస్తరించడానికి విస్తారమైన అవకాశాలను ఎలా అందజేస్తుందో మంత్రి హైలైట్ చేశారు. మిస్టర్ నీల్ మోహన్‌తో చర్చిస్తున్నప్పుడు, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ పర్యావరణ వ్యవస్థ, పెరుగుతున్న కంటెంట్ స్థలం మరియు యువ & విభిన్న జనాభాలో భారతదేశం యొక్క సంభావ్యత ఎలా ఉంటుందో మంత్రి నొక్కిచెప్పారు.

రోజు నిశ్చితార్థాలను ముగించడానికి, కేంద్ర మంత్రి ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ APEC మరియు భారతదేశంతో సహా అతిథి ఆర్థిక వ్యవస్థల నాయకులకు స్వాగత రిసెప్షన్‌లో పాల్గొన్నారు. రిసెప్షన్‌ను అధ్యక్షుడు జో బిడెన్ మరియు ప్రథమ మహిళ జిల్ బిడెన్ నిర్వహించారు. APEC సభ్యత్వంలో ఆస్ట్రేలియా ఉంది; బ్రూనై దారుస్సలాం; కెనడా; చిలీ; పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా; హాంకాంగ్, చైనా; ఇండోనేషియా; జపాన్; రిపబ్లిక్ ఆఫ్ కొరియా; మలేషియా; మెక్సికో; న్యూజిలాండ్; పాపువా న్యూ గినియా; పెరూ; ఫిలిప్పీన్స్; రష్యన్ ఫెడరేషన్; సింగపూర్; చైనీస్ తైపీ; థాయిలాండ్; అమెరికా సంయుక్త రాష్ట్రాలు; మరియు వియత్నాం.

పాపం అని ఓటు వేస్తే అదే రామగుండానికి శాపం అయింది

–ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

–కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

రామగుండం నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);8ఇంక్లైన్ కాలని–: ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 15,16,17,18,19 డివిజన్లో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాదయాత్ర చేస్తు ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని,మాయ మాటలతో మోసం చేసిన బీఆర్ఎస్ ను బొందపెట్టే సమయం మనకు వచ్చిందని తెలిపారు.రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో.. ఆధార్ కార్డు ఉంటే చాలు మహిళలకు బస్సులో ఉచితంగా ప్రయాణం, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇస్తాం, దాంతోపాటు 10లక్షలు ఆరోగ్యశ్రీ కూడా ఇస్తామని అన్నారు. 500కే గ్యాస్ సిలిండర్, పెళ్లి అయిన మహిళలకు నెలకు 2500 రూపాయలు, రేషన్ షాప్ లో 9రకాల వస్తువులు ఇస్తాము.. రైతులకు 2లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని అన్నారు.మగుండం ప్రాంతాన్ని సమస్యల గుండంగా చేసిన ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. దోపిడి, గడిల పాలన చేస్తున్న బీఆర్ఎస్ ను గద్దె దించాలని అన్నారు.బూడిద దోపిడి, ఇసుక దోపిడి, భూముల దోపిడి, కొలువుల దోపిడి చేసిన ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని, డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నరాని తెలిపారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను బానిసలు చెయ్యాలని చూస్తున్నరని ఆయన విమర్శించారు .ఈ నెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం ఇస్తే , రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ బ్లడ్‌తో వయసు తగ్గింపు

–బిలియనీర్ బ్రియాన్ జాన్సన్ సంచలన ప్రకటన

శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబర్ 16: టీనేజ్‌లో ఉండే ఉత్సాహం, శారీరక పటుత్వం.. వయసు పైబడ్డాక ఉండదు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అమెరికాలోని సాఫ్ట్‌వేర్ బిలియనీర్ బ్రియాన్ జాన్సన్ వివాదాస్పద 'మెడికల్ ధెరపీ'ని తీసుకుంటున్నారు. ఇందుకోసం ఆయన ఏటా 2 మిలియన్ డాలర్లకుపైగా ఖర్చు చేస్తున్నారు. తాజాగా ఆయన సంచలన ప్రకటన చేశారు. తన సూపర్ బ్లడ్ (ప్లాస్మా)తో తన తండ్రి(71) వయసును 25 ఏండ్లు తగ్గించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని ఒక లీటర్ ప్లాస్మాను మా నాన్నకు మార్పిడి చేశాను. దీంతో నా తండ్రి వయసు 25 ఏండ్లు తగ్గింది. ఇప్పుడు నా తండ్రి 46 ఏండ్ల వయసు వ్యక్తిలా ఉన్నారు' అని పేర్కొన్నారు.

చల్మెడకు మద్దత్తు త

నిస్వార్థంగా ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే సీపీఎంకి ఓటేయండి

- సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్

- ఖమ్మం అర్బన్ మండలంలో విస్తృతంగా ప్రచారం, పూలమాలలతో ఘనస్వాగతం

ఖమ్మం, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మంలో నిస్వార్థంగా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఎంకి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయండనీ సీపీఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపిచ్చారు. ఖమ్మం అర్బన్ మండలం గోళ్లగుడెంలో విస్తృతంగా ప్రచారం, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. సీపీఎం ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విస్తృతంగా ప్రచారం నిర్వహించి సమావేశాలు నిర్వహించడం జరిగింది. సీపీఎం కార్యకర్తలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ...టూ టౌన్ ప్రాంతంలో సీ పీ ఎం అధ్వర్యంలో మామిల్లగుడెం, అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అని అన్నారు. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడరా అని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు. నేను సామాన్యుడిని అని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు. ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అని ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు మచ్చ సూర్యం, లక్ష్మి, నర్రా రమేష్, చింతల రమేష్, తుడుం ప్రవీణ్, జే. వెంకన్నబాబు, భూక్యా ఉపేందర్ నాయక్, యాట రాజేష్, బి.సాగర్, కే.రాజేష్, యమ్.డి. గౌస్, సి.యచ్. భద్రం, షేక్. హుస్సేన్, పకిర్ సాబ్, బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి బిక్షం, నారపోగు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన పెద్దకంజర్ల అంబేద్కర్ యువజన సంఘం

సంగారెడ్డి నవంబర్ 16 (నేటి నిజం ప్రతినిధి)పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతున్నాయి.

పటాన్ చెరు మండకం పెద్ద కంజర్లకు చెందిన అంబెద్కర్ యువజన సంఘనికి చెందిన 30 మంది సభ్యులు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో బీఎస్పీ పార్టీ లో చేరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎస్పీ తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యపడుతుందని తెలిపారు.

నీలం మధు ముదిరాజ్ అనేక సంవత్సరాలు గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల కోసం పని చేస్తున్నాడని పేర్కొన్నారు. నీలం మధు చేస్తున్న సేవలకు , బహుజన సమాజ్ పార్టీ విధానాలకు ఆకర్షితులమై బీఎస్పీ లో చేరినట్లు వెల్లడించారు. తామంతా బీఎస్పీ పార్టీ గెలుపు లో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేసి నీలం మధు ముదిరాజ్ ని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని తెలిపారు.

పట్టణానికి చెందిన పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

-వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ పాలనలో వెనుకబడిపోయిందని అన్నారు.. ఆనాడు తెలంగాణ ఉద్యమం అన్ని వర్గాల ప్రజలు, మేధావులు ప్రజాస్వామికవాదులు చేశారని కానీ నేడు కేసీఆర్ తనొక్కడే చేశాడని గొప్పలు చెప్పుకోవడం చూస్తే విడ్డురంగా ఉందన్నారు.. నీళ్లు నిధులు నియామకల కోసం తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికి తప్ప సామాన్య ప్రజలకు నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదని అన్నారు.. నీళ్ల పేరు చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి వేలకోట్లు దోచుకున్నారని దానికి నిదర్శనం మొన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోవడమే అన్నారు..అధికారంలోకి వచ్చిన కెసిఆర్ కు అహంకారం పెరిగిపోయిందని సామాన్య ప్రజలను కూడా కలవడం కష్టంగా ఉంటూ తను ఒక నియంతల వ్యవహరిస్తున్నారని అన్నారు.. తను నియంత పాలనను చూసి విసిగి పోయారని అన్నారు.. గద్దె దించే సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.. నిన్నటి రోజు వేములవాడలో కేటీఆర్ మాట్లాడుతూ వేములవాడ దత్తత తీసుకున్న అని చెప్పేసి మాట్లాడడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉండి ఇప్పుడొచ్చి దత్తత తీసుకుంటానంటే ఇన్ని రోజులు వేములవాడ అభివృద్ధిలో వెనుకబడిందని నీకు మీకు మీరే చెబుతున్నారని అన్నారు..వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అడ్వకేట్ చేయడం చాలా సంతోషదాయకమని అందుబాటులో ఉండే వ్యక్తిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించవలసిందిగా ఆయన ప్రజలను కోరారు. మీ బిడ్డను మీ పేద బిడ్డను నాలుగు సార్లు ఓడిన ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తిని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించవలసిందిగా పేరుపేరునా కోరడం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో

మాజీ అధ్యక్షులు పిట్టల మనోహర్,అవధూత రజనీకాంత్, నరాల శ్రీనివాస్, పుప్పాల భాను కృష్ణ, కర్ల శ్రీకాంత్, జెట్టి శేఖర్, దాసరి శ్రీనివాస్, గుండవేని రవీందర్, కోయాల్కర్ శశి, పూర్ణం శెట్టి నాగరాజు, కద్దుల తిరుపతి, సుంకరనేని వంశీకృష్ణ, శ్యామ ప్రశాంత్, మొగిలి సుజాత, పిట్టల వెంకటేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ బింగి మహేష్, నాయకులు కూరగాయల కొమరయ్య చిలుక రమేష్, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, బొందిలా మహేష్, వలి, కనికరపు రాకేష్, ముప్పిడి శ్రీధర్, కొలకాని రాజు నేరెళ్ల శ్రీధర్, తుమ్మ మధు గుర్రం తిరుపతి, వస్తాది కృష్ణ ,నాగుల రాము, తోట లహరి, అరుణ్ తేజ చారి, సాయిని అంజయ్య, వరిజే మల్లేశం, తదితరులు ఉన్నారు.

జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మలను గెలిపించండి

- కాంగ్రెస్ నాయకులు తుమ్మలయుగంధర్,

-డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా కేవలం ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి పథంలో ఖమ్మం జిల్లాకు తెలంగాణలో ప్రత్యేక స్థానం కల్పించిన ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, డిసిసిబి డైరెక్టర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ టేకులపల్లిలో యాదవ సంఘం ప్రముఖులు, కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుమ్మల యుగంధర్, మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...అభివృద్ధికి మారుపేరైన తుమ్మల గెలుపు ఎప్పుడో ఖాయం అయిందని మెజార్టీ ఎంత వస్తుందని పందెం కాచుకుంటున్నారని తెలిపారు. దీనికి నిదర్శనంగా బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పార్టీ విధానాలు నచ్చక పార్టీ వీడి వెళుతున్నారు.

నచ్చని వారు సమస్యల గురించి అభివృద్ధి గురించి ప్రస్తావించి ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి నీచమైన రాజకీయాలతో జైలుకు పంపడం బిఆర్ఎస్ నాయకుల అలవాటైతే రాజకీయ వర్గాలకు అతీతంగా కేవలం ప్రజా సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టే తుమ్మల ఎక్కడ..? అని సూటిగా ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యాదవ కురుమలను గొర్రెల సంఘా లుగా గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసిందని హామీలు ఇవ్వకుండానే అనేక జీవోలు తెచ్చి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని హామీలు ఇచ్చి మాయమాటలతో మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని మేనిఫెస్టోలో లేకున్నా ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ బ్రిడ్జి, బైపాస్ రోడ్డు నిర్మాణం, కొత్త బస్టాండు, లకారం ట్యాంక్ బండ్ ప్రతిపాదనలు, రోడ్ల వెడల్పు కార్యక్రమం, రఘునాథపాలెం కొత్త మండలం ఏర్పాటు లాంటి నగర అభివృద్ధి కార్యక్రమాలు తుమ్మల హయాంలోనే జరిగినవని తుమ్మలనే గెలిపించుకుంటే నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి స్సిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో చింతల ఉపేందర్, పొదిలి పెద్ద పాపారావు యాదవ్, పల్లెబోయిన చంద్రం, బమ్మిడి శ్రీనివాస్, పొదిలి బిక్షం యాదవ్, చిలకల ధనంజయ్, మాధవ్ రావు, పోతుల భూపతి, ఎస్.కె సమీరా, రుప్పిని తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర పాలనతోనే సంపూర్ణ అభివృద్ధి : ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదరాబాద్, నవంబర్ 16:సుస్థిర పాలనతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించే బీఆర్ఎస్ పాలన కావాలో, అయ్యా అప్పా అంటూ ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసే పరిపాలన కావాలో ప్రజలు తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి తమ నేత, సీఎం కేసీఆర్ ఒక్కరేనని అన్నారు. కాంగ్రెస్‌కు మాత్రం ఏడాదికోసారి మారే సీఎంలున్నారని, అయిదేండ్లలో అయిదుగురు పరిపాలించిన దాఖాలాలు ఉన్నాయని ఆరోపించారు. ఇటువంటి పరిస్థితుల్లో సుస్థిర, సమర్థమైన సీఎం కేసీఆర్ పాలనకే మరో మారు జై కొట్టాలని కోరారు.

రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి పరిచిన బీఆర్ఎస్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కుందని, ప్రజలు స్వేతం కారుకే మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 9 వేల కోట్ల నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

10 సంవత్సరాలలో వేములవాడ అభివృద్ధి గుర్తుకు రాలేదా...

- కేటీఆర్ కు బిజెపి అభ్యర్థి వికాస్ రావు సూటి ప్రశ్న

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావును గెలిపిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి చెన్నమనేని వికాసరావు అన్నారు, చందుర్తి మండలంలో గురువారం బండపల్లి, ఎనగల్, జోగాపూర్, దేవుని తండా, సనుగుల, మర్రిగడ్డ, లింగంపేట, రామరావుపల్లి, కిష్టంపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వికాసరావు మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో వేములఎాడకు ఎన్నడూ రాని కేటీఆర్ ఎన్నికల సమయంలో వచ్చి వేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు, ప్రతిసారి కేటీఆర్ వేములవాడ తనకు రెండో కన్ను అని మాట్లాడడం జరుగుతుందని ఇప్పటివరకు వేములవాడలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు, రాజన్న క్షేత్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో వెనుకబడి పోయిందని రాజన్న పేరులో ముందుందని... అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు, పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు, గ్రామాల్లో బుక్ షాపుల కన్నా బెల్ట్ షాపులే అధికంగా కనిపిస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు లేక చెడు దారి నా పడుతున్నారన్నారు, ప్రతిమ ఫౌండేషన్ తరపున ఇప్పటికే వేములవాడ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో శుద్ధ జల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, మహిళలకు కుట్టు మిషన్లు, కులవృత్తులకు పరికరాలు అందజేయడం జరిగిందన్నారు, రానున్న రోజుల్లో ప్రతి మండలంలో వృత్తి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి బిజెపికి ఓటు వేయాలన్నారు, అన్ని గ్రామాల్లో వందలాది మంది మహిళలు మంగళ హారతులు దప్పు చప్పులతో వికాస్ రావుకు స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్,బిజెపి నాయకులు మార్త సత్తయ్య,సిరికొండ శ్రీనివాస్,రాకేష్, మోకిలే విజయేందర్, అంబాల శ్రీకాంత్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి,సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలకు సహకరించాలి..

-జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ, ఐ. ఏ. ఎస్

మెదక్, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి):సాధారణ ఎన్నికలు- 2023 , ఎన్నికల నియమావళి లో బాగంగా గా గురువారం IDOC లోని సమావేశ మందిరంలో నిర్వహించిన "రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల "తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కేంద్ర ఎన్నిక సంఘం నియమించిన జిల్లా సాధారణ పరిశీలకులు , పృథ్వీరాజ్ బీపీ, ఐ ఏ ఎస్, వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్ జిల్లా పోలీస్ పరిశీలకులు సంతోష్ కుమార్ తుకారాం డిఐజి ,లతో జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టరు రాజర్షి షా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పాల్గొన్నారు . ఈ సందర్భముగా జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీ ర్రాజ్ బీపీ, ఐ ఏ ఎస్ మాట్లాడుతూ జిల్లా లో రెండు నియోజక వర్గం లో జరిగే ఎన్నికలకు రాజకీయ పార్టీలు , ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు నిరంత రం పర్యవేక్షణ కొనసాగుతుందని , ఇఅఎ ఎన్నికల నియమావళి ని తప్పక పాటించాలని అన్నారు . ఈ ఎన్నికలలో కేంద్ర ఎన్నికలసంఘం కొత్త సాంకేతిక పరిజ్ఞాన తో FST , SST టీం లను ఏర్పాటు చేసిందని తద్వారా ఏం సి ఏం సి సెంటర్లో టీవీ లు ఎర్పాటుచేసి మోనిటరింగ్ చేస్తుందని తెలిపారు.

జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలని, , 10.000 రూపాయల కంటే ఎక్కువ బ్యాంక్ నుంచి డ్రా చేసుకోవద్ద నారు. ఎన్నికల ప్రచార సామాగ్రి రవాణా కోసం అనుమతి పొందాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల యొక్క ఖర్చుల విలువలు ఇఅఎ ధరల సూచీ విలువల ప్రకారం వర్తిస్తాయని ,ఏదైనా అనువ రానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, అభ్యర్థి ఖర్చు నమోదు చేయాలని, జిల్లా పోలీస్ పరిశీలకుడు, సంతోష్ కుమార్ తుకారాం మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ఎన్నికల విధులను సమర్థవంతగా నిర్వహించే ల, రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులకు సహకరించాలన్నారు. ఎన్నికల్లో పోలీస్ పాత్ర చాలా గొప్పదని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కు అవకాశం కల్పించాలని. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో రాజకీయ పార్టీలు,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సహకరిం చాలని, రాజకీయ పార్టీల కు,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కు ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవా లన్నారు . జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టరు రాజర్షి షా మాట్లాడుతూ , దాతలు చేసే సహాయ సహకారాలు ,ఎన్నికల ప్రచార ఖర్చు లు అభ్యర్థి ఖాతా లో జమ అవుతాయన్నారు .ఈ నెల 18 న రెండవ రాండమైజేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ , 'BV RITఇంజనీరింగ్ కలశాల నర్సా పూర్ లో ఉంటుందన్నారు. ప్రతి ఓటర్ గుర్తించిన 13 గుర్తింపు పొం దిన కార్డ్ లలో ఏదో ఒక కార్డ్ తీసుకొని పోలింగ్ కేంద్రానికి రావాలన్నారు,

చింతా ప్రభాకర్ కు మద్దతుగా ఆర్ఎంపి, పిఎంపీల ప్రచారం.

సంగారెడ్డి, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతుగా కొండాపూర్ మండలంలో పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో మండలంలోని అసోసియేషన్ సభ్యులకు కారుకు ఓటు వేయాలని సూచించారు...

క్లినిక్ కు వచ్చే ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని వారు వారితో కోరారు...

ఆర్ఎంపి, పిఎంపీలు బీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడుకుంటుందని తెలిపారు...

ఆర్ఎంపీ , పీఎంపీల సమస్యలను చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తే సత్వరమే స్పందించి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్న వ్యక్తి చింతా ప్రభాకర్ అని అలాంటి వ్యక్తికి ఓటు వేయాలని వారు తెలిపారు...

ఈకార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జేఏసీ నెంబర్ సి హెచ్ హనుమంత్, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, ప్రెసిడెంట్ వెంకట రామ్ రెడ్డి, డిస్టిక్ కన్వీనర్ ప్రభుదాస్, ఆర్. ఎం.పి డాక్టర్స్ రవిశంకర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

ఈనెల 24,25,26 తేదీల్లో ఎల్బీ స్టేడియంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

హైదరాబాద్, నవంబర్ 16: ప్రజల క్షేమం, శాంతి, శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రీ క్రిస్మస్ వేడుకలను ఈనెల 24, 25, 26వ తేదీలలో సికింద్రాబాద్లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు గణిత శాస్త్రజ్ఞుడు, విద్యావేత్త, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల వ్యవస్థాపకుడు, జీసీకే కన్వీనర్ డాక్టర్ డబ్ల్యుఎఫ్ కుముయి తెలిపారు. రక్షణ టీవీ మీడియా మినిస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల బెన్‌హూర్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని హోటల్ వెస్టిన్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుముయి మాట్లాడుతూ ఈ వేడుకలు ప్రతిరోజూ సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ముందుగా కియామత్‌పురాలోని రాక్ చర్చ్‌లో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు పాస్టర్లు, క్రైస్తవ మంత్రులు, నిపుణులను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు చెప్పారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు శాంతియుతంగా సహజీవనం చేసే ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో ఉన్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలను స్థాపించినందున.. అకడమిక్ ఎక్సలెన్సీల అవకాశాలను అన్వేషించడానికి, మార్పిడి చేసుకోవడానికి ప్రజలను, సంస్థలను ప్రోత్సహించడానికి విధానపరమైన ఆమోదం కోసం భారత ప్రభుత్వం, పోలీసు శాఖ ఇతర విభాగాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ సంస్థలు వివిధ రంగాలలో పరిశోధనా విభాగాలలోనే కాకుండా గ్లోబల్ మిలీనియం లక్ష్యాల ఆధారంగా సామాజిక ఆందోళనల్లో కూడా సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షణ టీవీ ఆపరేషన్ డైరెక్టర్ ప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సమ్మిళిత వైపు దూసుకెళ్తోన్న భారత్

హైదరాబాద్, నవంబర్ 16:భారతదేశంలోని 823 నగరాలు మరియు పట్టణాల నుండి వినియోగదారులు పైసాబజార్ ప్లాట్‌ఫారమ్‌లో తమ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేకుంటున్నారు. ప్రతి నెల, మేము దేశంలోని 1000 భౌగోళిక ప్రాంతాల నుండి విచారణలను పొందుతాము. టైర్ 1 మెట్రోల నుండి వినియోగదారులకు మరియు టైర్ 2,3లో నివసించే వారికి మరియు వెలుపల ఉన్న వారి మధ్య అధికారిక క్రెడిట్ యాక్సెస్ చుట్టూ ఉన్న అసమానతను అర్థం చేసుకోవడం మా ముఖ్య లక్ష్యాలలో ఒకటి. మా అధ్యయనం వెల్లడించే దాని ప్రకారం, మెట్రోలలో వినియోగదారులకు సులభంగా రుణ అవకాశాలు లభిస్తున్నట్లు తెలుస్తున్నప్పటికీ , భారత్ అంతటా పెరుగుతున్న రుణ అవకాశాలతో మెట్రో , మెట్రోయేతర నగరాల నడుమ అంతరం మూసివేయబడుతుందని స్పష్టమైంది.? ఆర్థిక సంవత్సరం 2023లో నూతన క్రెడిట్ స్కోర్ వినియోగదారులలో 75% మంది మెట్రోయేతర నగరాల నుండి వచ్చారు? మెట్రోలు మరియు నాన్-మెట్రోలలో రెండింటిలోనూ తమ తొలి ఋణం పొందిన సగటు వయసు ఒకేలా వుంది ? మెట్రోయేతర వినియోగదారులలో 37% మంది తమ మొదటి రుణాన్ని 25 ఏళ్ల కు ముందే తీసుకున్నారు? నాన్-మెట్రో మరియు మెట్రో వినియోగదారులకు ఆమోదం రేట్లు సమానంగా ఉన్నాయి? మెట్రోయేతర వినియోగదారులలో 22% మంది 5 లేదా అంతకంటే ఎక్కువ క్రియాశీల క్రెడిట్ ఖాతాలను కలిగి ఉన్నారువినియోగదారులతో సంభాషణలు మరియు మా పరిశోధనలు భౌగోళిక ప్రాంతాలలో ఈ క్రెడిట్ యాక్సెస్‌ను సడలించడం ప్రాథమికంగా రెండు కారణాల వల్ల జరిగిందని సూచించింది. మొదటిది పెరిగిన డిజిటలైజేషన్, రెండవది దేశవ్యాప్తంగా వినియోగదారులకు క్రెడిట్ హ్యాండిల్‌పై పెరుగుతున్న ఆకాంక్ష మరియు సౌకర్యం.అయితే, మెరుగైన యాక్సెస్‌తో, బాధ్యతాయుతమైన క్రెడిట్ ప్రవర్తన మరియు తమ స్కోర్‌ను ట్రాక్ చేయడం మరియు నిర్మించడం యొక్క ప్రాముఖ్యతపై వినియోగదారులకు అవగాహన కల్పించడం ఇప్పుడు తక్షణ అవసరం. ఉదాహరణకు, మెట్రోలు మరియు నాన్-మెట్రోలు రెండింటిలోనూ 25% కంటే తక్కువ మంది వినియోగదారులు అద్భుతమైన క్రెడిట్ ప్రొఫైల్‌ను కలిగి ఉన్నారు.

ఇంటింటి ప్రచారంలో పువ్వాడ సతీమణి

ఖమ్మం, నవంబర్ 16:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగర ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసిన ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ కే తమ ఓటువేసి మళ్ళీగెలిపించి..హ్యాట్రిక్ విజయాని అందించాలని కోరుతూ వారి సతీమతి పువ్వాడ వసంత లక్ష్మి ఖమ్మం నగరంలోని 12వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు.

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
E.P. NO 74 OF 2017 IN O.S NO 985 OF 2014

BETWEEN:
1.Mr. Pronab Dey S/o. Late Kalipada Dey Aged about 53 yrs. Occ: Goldsmith, R/o.H.